## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనను్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

RNI NO:APTEL16151

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 72 మంగళవారం, అక్టోబర్ 8, 2024 ఎడిటర్: పి. వేణుగోపాల్‌రెడ్డి పేజీలు : 8 వెల: రూ.2


# అమృత్ 2 కింద సాయం చేయండి

రూ.17,000 కోట్లతో సీవరేజ్ ప్రాజెక్టు..

7,444 కిలోమీటర్ల మేర సివరేజ్‌ల నిర్మాణం

27 మునిసిపాలిటీలు కలిపి మాస్టర్ ప్లాన్

మెట్రో రెండో దశ భారం సగం భరించాలి

కేంద్ర మంత్రి ఖట్టర్‌కు సీఎం రేవంత్ విజ్ఞప్తి

సివరేజ్ డీపీఆర్‌ను అందజేసిన ముఖ్యమంత్రి

వరద నష్టం పనులకు రూ.5438 కోట్లివ్వండి

ఆదిలాబాద్, మంచిర్యాల, కుమ్రంభీమ్ జిల్లాల్ని

నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలుగా ప్రకటించండి

విభజన సమస్యలను పరిష్కరించండి

హెూంమంత్రి అమిత్ షాకు రేవంత్ విజ్ఞప్తి



న్యూఢిల్లీ, అక్టోబరు 7 : మూసీ ప్రక్షాళన విషయంలో దూకుడు మీదున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైదరాబాద్ నగరంలోని సీవరేజ్‌ను మూసీలో కలవకుండా చూసేందుకు ఉద్దేశించిన హైదరాబాద్ సమగ్ర సీవరేజీ మాస్టర్ ప్లాన్(సీఎస్ఎంపీ)కు కేంద్ర ప్రభుత్వం సాయం కోరారు. మాస్టర్ ప్లాన్‌ను అమృత్ 2.0లో చేర్చి ఆర్థిక సహాయం అందించాలని కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌ను అభ్యర్థించారు. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల ముఖ్యమంత్రుల సమావేశంలో పాల్గొనేందుకు ఢిల్లీకి వచ్చిన రేవంత్‌రెడ్డి సోమవారం నిర్మాణ్ భవన్‌లో ఖట్టర్‌తో భేటీ అయ్యారు. హైదరాబాద్‌తో పాటు సమీప 27 పురపాలక సంఘాలతో కలుపుకొని 7,444 కి.మీ మేర రూ.17,212.69 కోట్లతో సీఎస్ఎంపీకి డీపీఆర్‌ను రూపొందించినట్లు తెలిపారు. సదరు డీపీఆర్‌ను కేంద్ర మంత్రికి సీఎం అందజేశారు. ప్రపంచ స్థాయిలో హైదరాబాద్ ప్రజల జీవన ప్రమాణాలు ఉండాలనే లక్ష్యంతో నగరంతో పాటు సమీప మునిసిపాలిటీలలో 100 శాతం ద్రవరూప వ్యర్థాలను శుద్ధి చేయాలని తమ ప్రభుత్వం సంకల్పించిందని చెప్పారు. హైదరాబాద్‌లో మురుగు శుద్ధి వ్యవస్థ పురాతనమైనదని, ప్రస్తుత అవసరాలకు తగినట్లుగా లేదని తెలిపారు. సమీప పురపాలక సంఘాల్లోనూ సరైన మురుగు నీటి పారుదల వ్యవస్థ లేదని చెప్పారు. హైదరాబాద్‌లో మూసీ నది 55 కిలోమీటర్ల మేర ప్రవహిస్తోందని, దానికి ఇరువైపులా కలిపి 110 కిలోమీటర్ల మేర నగరంలోని మురుగు అంతా మూసీలోనే చేరుతోందని వివరించారు. ఈ మురుగు మూసీలో

(మిగతా 2వ పేజీలో)



## ఆ కేటాయింపుల్లో జోక్యం చేసుకోలేం

పారిశ్రామిక, ఐటీ అభివృద్ధికే ప్రభుత్వ ప్రోత్సాహకాలు

పనులు ప్రారంభించని ఇందూ టెక్ జోన్, బ్రాహ్మణి.. స్టార్‌గేజ్, అనంత టెక్నాలజీ, జేటీ హెూల్డింగ్స్‌లకు భూ కేటాయింపు రద్దు చేసి స్వాధీనం చేసుకోవాలి

2001-2006 మధ్య 4,156 ఎకరాల భూ కేటాయింపులు

17 ఏళ్లకుపైగా సుదీర్ఘ విచారణ జరిపిన హైకోర్టు

62 కంపెనీలు, పిటిషన్ల వాదనలు విన్న ధర్మాసనం

ఎట్టకేలకు తుదితీర్పు వెల్లడించిన సీజే బెంచ్

హైదరాబాద్: ఉమ్మడి రాష్ట్రంలో 2001 నుంచి 2006 మధ్య పరిశ్రమలకు జరిగిన భూ కేటాయింపుల్లో జోక్యం చేసుకోలేమని హైకోర్టు తేల్చి చెప్పింది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సహా వివిధ పరిశ్రమల అభివృద్ధికే సర్కార్ రాయితీ, ప్రోత్సాహకాలు కల్పించిందని స్పష్టం చేసింది. అయితే భూ కేటాయింపు జరిగినా, ఇప్పటివరకు

(మిగతా 2వ పేజీలో)



## హైడ్రాకూ ఓ మొబైల్ యాప్

చెరువులు, ప్రభుత్వ స్థలాలపై నిఘా

ఆక్రమణలపై ఫిర్యాదుచేసేలా రూప కల్పన

త్వరలో అందుబాటులోకి అప్లికేషన్

చెరువుల పూర్వవైభవానికి హైడ్రా ప్రణాళిక

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 7 : మహా నగరంలో చెరువులు, పార్కులు, ప్రభుత్వ స్థలాలపై నిరంతర నిఘాకు హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ(హైడ్రా) చర్యలు తీసుకుంటోంది. ఆక్రమణలపై పౌరులు ఫిర్యాదు చేసేలా మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కసరత్తులు చేస్తోంది. ఇక నుంచి కబ్జాలను నియంత్రించేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించుకునేందుకు రంగం సిద్ధం చేస్తోంది. ఈ మేరకు సోమవారం జరిగిన లేక్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశంలో ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఆక్రమణల సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు యాప్‌ను రూపొందించాలని హైడ్రా నిర్ణయించింది. ఇందులో భాగంగా ఆక్రమణల ఫొటోలను అప్‌లోడ్ చేయడం ద్వారా ఫిర్యాదు నమోదవుతుంది. సంబంధిత ప్రాంత బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాయి. యాప్ రూపకల్పన బాధ్యతలను ఓ ఏజెన్సీకి అప్పగించినట్టు హైడ్రా వర్గాలు పేర్కొన్నాయి. చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ల గుర్తింపునకు రెవెన్యూ, ఇరిగేషన్, నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ(ఎన్ఆర్ఎస్ఏ), స్టేట్ రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్ సెంటర్(ఎస్ఆర్ఎస్‌సీ), సర్వే ఆఫ్ ఇండియా

(మిగతా 2వ పేజీలో)

# స్వర్ణాంధ్ర @ 2047 సాకారానికి సహకరించండి

విశాఖ రైల్వే జోన్‌కు డిసెంబర్లో శంకుస్థాపన చేయండి

ప్రధానికి చంద్రబాబు వినతి.. ఢిల్లీలో దాదాపు గంటపాటు చర్చలు

వరదలతో దెబ్బతిన్న రాష్ట్రానికి మరిన్ని నిధులివ్వాలని అభ్యర్థన

పోలవరం నిధులకు కేంద్ర కేబినెట్ ఆమోదంపై కృతజ్ఞతలు

త్వరగా నిధులిస్తే నవంబర్లోనే పనులు మొదలుపెడతామని వెల్లడి

అనంతరం రైల్వే మంత్రితో చర్చలు

రాష్ట్ర మౌలిక వసతుల ప్రాజెక్టుల్లో రైల్వే పెట్టుబడులు 73,743 కోట్లు

హౌరా-చెన్నై 4 లైన్లుగా మార్పు.. 73 రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ

మరిన్ని లోకల్ రైళ్లకు పచ్చజెండా.. 'ఎక్స్'లో చంద్రబాబు వెల్లడి

నేడు గడ్కరీ, గోయల్, పురీలతో భేటీ.. అమిత్ షా, నిర్మలతోనూ చర్చలు



న్యూఢిల్లీ, అక్టోబరు 7 : వికసిత భారత్ లక్ష్యంలో భాగంగా 2047 నాటికి స్వర్ణాంధ్రను సాధించేలా కేంద్రం మద్దతివ్వాలని ప్రధాని మోదీకి సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. 'స్వర్ణాంధ్ర విజన్' సాకారానికి సంపూర్ణంగా సహకరించాలని కోరారు. సోమవారమిక్కడ ప్రధాని నివాసంలో సీఎం చంద్రబాబు ఆయనతో సుమారు గంట పాటు చర్చించారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై కీలక చర్చలు జరిపారు. విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు డిసెంబరులో శంకుస్థాపన సేందుకు రావలసిందిగా ఇదే సందర్భంగా అభ్యర్థించినట్లు తెలిసింది. అలాగే ఇటీవల భారీ వర్షాలు, వరదలతో అతలాకుతలమైన ఏపీకి మరిన్ని నిధులిచ్చి ఆదుకోవాలని కోరారు. బుడమేరు వరదలపై కేంద్ర బృందం నివేదిక ఇచ్చిన తర్వాత ప్రధానితో ముఖ్యమంత్రి భేటీ కావడం ఇదే మొదటిసారి. అలాగే పోలవరం ప్రాజెక్టు పనులు తిరిగి ప్రారంభించాలని, మరో సీజన్ నష్టపోకుండా వరద తగ్గుముఖం పట్టగానే నవంబర్లోనే కొత్త డయాఫ్రం వాల్ పనులు ప్రారంభించి.. వేసవి కల్లా పూర్తిచేసేందుకు నిధులిచ్చి సహకరించాలని ప్రధానికి విజ్ఞప్తి చేసినట్లు సమాచారం. 'రాష్ట్రాభివృద్ధికి ఎంతో కీలకమైన జాతీయ రహదారుల ప్రాజెక్టులను కేటాయించాలి. ప్రధానమంత్రి ఉజ్వల్ యోజనను రాష్ట్రంలో విస్తృతంగా అమలు చేయాలి. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న 60లక్షల మందికి లబ్ధి చేకూర్చాలి. రాజధాని అమరావతిలో మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు వేగంగా పూర్తయ్యేలా సహకరించాలి' అని కోరారు. మోదీతో సమావేశం ముగిసిన వెంటనే చంద్రబాబు తన అధికార నివాసానికి వెళ్లిపోయారు. అక్కడ రైల్వే, ఎలక్ట్రానిక్స్-ఐటీ శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో భేటీ అయ్యారు. కేంద్ర ప్రాజెక్టులకు పెండింగ్ నిధుల మంజూరు, విశాఖ రైల్వే జోన్ పురోగతిపైనా చర్చించినట్లు తెలుస్తోంది. రాజధానికి అనుసంధానించే రైల్వే ప్రాజెక్టుల గురించి, రాష్ట్రంలోని పోర్టుల అభివృద్ధి, అనుసంధానంపైనా కేంద్ర మంత్రితో భేటీలో చంద్రబాబు వివరించినట్లు సమాచారం. వీరిద్దరితో భేటీల వివరాలను ఆ తర్వాత సీఎం 'ఎక్స్'లో పంచుకున్నారు. ప్రధానితో చర్చలు ఫలవంతంగా జరిగాయన్నారు. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి సవరించిన వ్యయ అంచనాలకు

(మిగతా 2వ పేజీలో)

## తెలంగాణను ఏం చేద్దాం అనుకుంటున్నవ్ స్వామి?: సీఎం రేవంత్‌పై కేటీఆర్





## పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని అమలుచేస్తాం: మంత్రి లోకేశ్



## ప్రజా సేవలో 23 ఏళ్లు

'వికసిత్ భారత్'లక్ష్యం కోసం కృషి చేస్తానన్న మోదీ

## మానవ హక్కుల్ని కాలరాశారు

ఉల్లంఘనల్లో నక్సల్స్ టాప్

రెండేళ్లలో నక్సల్స్‌ను రూపుమాపుతాం

తెలంగాణ, ఏపీ, మహారాష్ట్రల పనితీరు అద్భుతం

వామపక్ష తీవ్రవాద ప్రభావిత రాష్ట్రాల సీఎంల సదస్సుల్లో అమిత్ షా వ్యాఖ్య



# ఆ కేటాయింపుల్లో జోక్యం చేసుకోలేం



ఎలాంటి నిర్మాణం, కార్యకలాపాలు ప్రారంభించని ఇందూటెక్ జోన్, బ్రాహ్మణి, స్టార్‌గేజ్, అనంత టెక్నాలజీ, జేటీ హోల్డింగ్స్.. కంపెనీల నుంచి దాదాపు 850 ఎకరాలను నాలుగు నెలల్లోగా స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. సుదీర్ఘ విచారణ అనంతరం సీజే ధర్మాసనం తీర్పు ఇస్తూ వాదనలను ముగించింది. ఎలాంటి టెండర్లు, ప్రకటనలు లేకుండా పలు కంపెనీలకు ప్రభుత్వం భూ కేటాయింపు జరిపిందని, ఇది రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ హైదరాబాద్‌కు చెందిన ఛత్రి స్వచ్ఛంద సంస్థతోపాటు మరో ఇద్దరు హైకోర్టులో 2007లో పిటిషన్ దాఖలు చేశారు. గత పదేళ్లలో జరిపిన భూ కేటాయింపులపై సమీక్ష జరిపి మార్కెట్ విలువ ప్రకారం వసూలు చేయాలని, కార్యకలాపాలు ప్రారంభించని కంపెనీల నుంచి భూమి వెనక్కి తీసుకునేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. లీజు/అమ్మకం జరిపే ముందు టెండర్లు పిలిచిన తర్వాతే కేటాయింపులు చేసేలా ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ పిటిషన్‌పై 17 ఏళ్లకుపైగా విచారణ కొనసాగగా.. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జే.శ్రీనివాస్‌రావు ధర్మాసనం తాజాగా 72 పేజీల తీర్పు వెలువరించింది.

**వేలాది మందికి ఉద్యోగావకాశాలు..**

'పిటిషనర్ వాదనల మేరకు.. ప్రహజ వనరులైన భూమి, గాలి, నీరు అత్యధిక ప్రజా ప్రయోజనాలకు వినియోగించాలి. రాష్ట్రంలో పరిశ్రమలను ప్రోత్సహించడం, మౌలిక సదుపాయాల కల్పనకు ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్(ఏపీఐఐసీ) ఏర్పాటైంది. 2001 నుంచి 2006 మధ్య నామినేషన్ ప్రాతిపదికన టెండర్లు లేకుండా 4,156.81 ఎకరాలను కార్పొరేషన్ పలు కంపెనీలకు కేటాయించింది. అభివృద్ధి ముసుగులో వేల ఎకరాలను ప్రభుత్వం ప్రైవేట్‌కు కారుచౌకగా కేటాయించింది. ప్రభుత్వ వాదన మేరకు.. రాష్ట్రంలో పారిశ్రామిక వృద్ధిని ప్రోత్సహించడానికి భూ కేటాయింపులు జరిగాయి. ప్రపంచ వ్యాప్తంగా ఐటీ రంగం వేగంగా అభివృద్ధి చెందుతున్న క్రమంలో హైదరాబాద్‌లోనూ పరిశ్రమల ఏర్పాటు సహకరించి ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఐటీ రంగ అభివృద్ధి, పరిశ్రమల ఏర్పాటుతో ఆర్థిక ప్రగతి పెంపొందించడానికి ప్రభుత్వం పలు విధానాలను రూపొందించింది. ఈ కేటాయింపులు చేసిన ఏడాది తర్వాత పిటిషన్ దాఖలు చేశారు. విచారణలో ఉండగా, అనేక పరిశ్రమలు కార్యకలాపాలను ప్రారంభించాయి. వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించాయి. ఆ భూమికి ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం సొమ్ము వసూలు చేయాలని ఆదేశిస్తే.. అది ప్రభుత్వ విధాన నిర్ణయాలకు విరుద్ధం అవుతుంది. ఈ దశలో జోక్యం చేసుకొని ఎలాంటి ఆదేశాలు ఇచ్చినా, అన్ని కంపెనీలపైనే కాదు దానిపై ఆధారపడిన వారిపైనా ప్రభావం చూపుతుంది. ఇప్పుడు భూ కేటాయింపుపై ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేం. అయితే, భూ కేటాయింపులు జరిగినా ఇప్పటివరకు కార్యకలాపాలు ప్రారంభించని ఐదు కంపెనీల నుంచి దాదాపు 840 ఎకరాలను అధికారులు నాలుగు నెలల్లో వెనక్కి తీసుకోవాలి'అని ప్రభుత్వాన్ని ఆదేశించింది.

**పరిశ్రమల అభివృద్ధికి ఏపీఐఐసీ...**

'పారిశ్రామిక అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం 1973, సెప్టెంబర్ 26న ఏపీఐఐసీని ఏర్పాటు చేసింది. ఉద్యోగ, ఉపాధి కల్పించడంలో భాగంగా పరిశ్రమలను ఆకర్షించడమే రాష్ట్ర ప్రభుత్వ విధానంలోని ప్రధాన ఉద్దేశం. అయితే, ప్రభుత్వ ఆస్తుల కేటాయింపు విషయంలో విధానం పారదర్శకంగా, నిష్పాక్షికంగా ఉండాలి (ఈ సందర్భంగా సుప్రీంకోర్టు వెలువరించిన పలు తీర్పులను ధర్మాసనం ప్రస్తావించింది). భూకేటాయింపులకు సంబంధించి కమిటీని ఏర్పాటు చేస్తూ 2000, మే 25న జీవో 3 విడుదల చేసినట్టు ప్రభుత్వం పేర్కొంది. ఐటీ రంగానికి ప్రోత్సాహకాలు కల్పించడంలో అర్హతలు, విధివిధానాలు, దరఖాస్తులు, వాటి పరిశీలనా విధానం, షరతులు తదితరాలతో ప్రభుత్వ విధానానికి రూపకల్పన జరిగిందని చెప్పింది. రాష్ట్రంలో ఐటీ రంగం 2004-%05లో 64.05 వృద్ధి సాధించగా, జాతీయ సగటు 34 శాతమే. 2007-08లో పరిశ్రమల ఎగుమతి రూ.8,270 కోట్లతో 41 శాతం ఉండగా జాతీయ సగటు 33.88 మాత్రమే.. ఐటీ రంగానికి సంబంధించి 1997 నుంచి 2007-%08 దాకా 1584 యూనిట్లు ఏర్పాటు కాగా, రూ.26,122 కోట్ల ఎగుమతులు, రూ.10,101 కోట్ల పెట్టుబడులు, 2.39 లక్షల ఉద్యోగాలు కల్పించినట్టు పేర్కొంది. 2002-05, 2005-%10 మధ్య ఐటీ పాలసీ కారణంగా హైటెక్ సిటీ, సాఫ్ట్‌వేర్ పరిశ్రమలు మాదాపూర్‌లో, బహుళ జాతీయ సంస్థలు, మైక్రో సాఫ్ట్, సీఏ, కాన్ఫో, యుబీఎస్, ఫ్రాంక్లిన్ అండ్ టెంపుల్టన్, విప్రో, హనీవెల్, అమెజాన్, తదితర బహుళజాతి కంపెనీలు ఏర్పాటయ్యాయి. రూ వందల కోట్ల పెట్టుబడులతో వేలమందికి ఉద్యోగాలు, ఉపాధి లభించింది'అని పేర్కొంది.

**భూ కేటాయింపుల్లో వివక్ష లేదు..**

'భూకేటాయింపుల్లో దురుద్దేశాలు, వివక్ష ఉన్నట్టు పిటిషనర్ చెప్పలేదు. ఇవి లేకుండా ప్రభుత్వ నిర్ణయాలు ఏకపక్షమని చెప్పలేం. ఈ కారణంగా పారిశ్రామిక అభివృద్ధికి రాయితీ మీద భూకేటాయింపులో ప్రభుత్వ విధానంలో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదు. ప్రభుత్వం విధానాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ భూకేటాయింపులపై చర్యలు తీసుకొంటోంది. భూకేటాయింపులకు సంబంధించి ప్రభుత్వ విధానాల్లో జోక్యం చేసుకోలేం అంటూ పిటిషన్‌లో విచారణ ముగిస్తున్నాం'అని స్పష్టం చేసింది.

# అమృత్ 2 కింద సాయం చేయండి

చేరకుండా ఉండేందుకు ట్రంక్ సీవర్స్ మెయిన్స్, లార్జ్ సైజ్ బాక్స్ డ్రెయిన్స్, కొత్త సీవరేజీ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల నిర్మాణానికి రూ.4 వేల కోట్లతో డీపీఆర్‌ను రూపొందించినట్లు చెప్పారు. డీపీఆర్‌ను ఆమోదించాలని, పనుల అనుమతికి చొరవ చూపాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు.

**మెట్రో రెండో దశకు సహకరించండి**

హైదరాబాద్ మెట్రో రెండో దశలో భాగంగా ఐదు కారిడార్లలో 76.4 కిలోమీటర్ల మేర డీపీఆర్‌లు పూర్తయినట్టు ఖట్టర్‌కు రేవంత్ వివరించారు. ఈ కారిడార్ల నిర్మాణానికి రూ.24,269 వ్యయం అవుతుందని అంచనా వేశామని, కేంద్రం సగం భరించాలని కోరారు. త్వరలోనే డీపీఆర్‌ను సమర్పిస్తామని చెప్పారు. ప్రాజెక్టు త్వరగా కార్యరూపం దాల్చేందుకు సహకరించాలని కోరారు.

**వరద సాయం చేయండి**

ఇటీవల భారీ వర్షాల వల్ల తెలంగాణకు జరిగిన నష్టాన్ని పూరించేందుకు రూ.5438 కోట్లు విడుదల చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కోరారు. ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 8 వరకు భారీ వర్షాల వల్ల తెలంగాణలో జరిగిన నష్టాన్ని అమిత్‌షాకు వివరించారు. 4.15 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని, రహదారులు, కల్వర్టులు, చెరువులు, కాలువలు దెబ్బ తిన్నాయని, లక్షకు పైగా పశువులు, ఇతర మూగ జీవాలు మృతి చెందాయని తెలిపారు. కేంద్ర బృందం ఇప్పటికే నష్టపరిహారాన్ని అంచనా వేసిందని, తక్షణం రూ.5438 కోట్లు విడుదల చేస్తే మౌలిక వసతుల పునరుద్ధరణ, మరమ్మతుల పనులు చేపడతామని తెలిపారు. ఎస్డీఆర్ఎఫ్ కింద విడుదల చేసిన రూ.416.80 కోట్ల నిధులకూ, పునరుద్ధరణ, మరమ్మతు పనులకు విడుదల చేసే నిధులకూ ముడి పెట్టవద్దని విజ్ఞప్తి చేశారు. వామపక్ష తీవ్రవాద ప్రభావిత జిల్లాల్లో అదిలాబాద్, మంచిర్యాల, కుమ్రం భీమ్ అసిఫాబాద్ జిల్లాలను తిరిగి చేర్చాలని రేవంత్‌రెడ్డి అమిత్ షాను కోరారు. గతంలో ఈ జిల్లాలను నక్సల్స్ పీడిత జిల్లాల్లోంచి తొలగించిన విషయాన్ని గుర్తు చేశారు. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్‌లు తెలంగాణ సరిహద్దుల్లో ఉన్నాయని, ఈ రాష్ట్రాల నుంచి మావోయిస్టులు తెలంగాణలో కార్యక్రమాలను విస్తరించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా చర్ల మండలం, కొండవాయి, ములుగు జిల్లా వెంకటాపురం మండలం, అలుబాక గ్రామాల్లో సీఆర్‌పీఎఫ్, జేటీఎఫ్ క్యాంపులు ఏర్పాటు చేయాలని కోరారు. స్పెషల్ పోలీస్ ఆఫీసర్స్‌కు చెల్లించాల్సిన నిధుల్లో కేంద్రం వాటా 60 శాతం నాలుగేళ్ల నుంచి పెండింగ్‌లో ఉందని, రూ.18.31 కోట్లు విడుదల చేయాల్సి ఉందని రేవంత్‌రెడ్డి తెలిపారు. 1065 మందిని స్పెషల్ పోలీస్ ఆఫీసర్స్‌లో చేర్చుకోవడానికి నిబంధనలు సడలించాలని కోరారు. ములుగు జిల్లా పేరూరు, ములుగు, కన్నాయిగూడెం, జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల, మహాముత్తారం, కాటారం పోలీస్ స్టేషన్లను బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. కొత్తగా నియమితులైన పోలీసు సిబ్బందికి గ్రేహౌండ్స్ ద్వారా తీవ్రవాద వ్యతిరేక వ్యూహాల్లో శిక్షణ ఇప్పిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. 2024%-%25 సంవత్సరంలో ఈ శిక్షణకు రూ.25.59 కోట్ల అదనపు బడ్జెట్ అవసరమని, ఆ మొత్తాన్ని విడుదల చేయాలని కేంద్ర హోంమంత్రికి విజ్ఞప్తి చేశారు. పెండింగ్‌లో ఉన్న రాష్ట్ర విభజనల సమస్యల పరిష్కారానికి సహకరించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. షెడ్యూలు 9 లోని ప్రభుత్వ భవనాలు, కార్పొరేషన్ల పంపిణీకి, షెడ్యూలు 10లోని సంస్థలకు సంబంధించిన వివాదాలను సామరస్య పూర్వకంగా పరిష్కరించేందుకు తోడ్పడాలని కోరారు. పునర్విభజన చట్టంలో ప్రస్తావించని ఆస్తులు, సంస్థలు తమవేని ఏపీ చెప్పుకుంటోందని, ఈ విషయంలో తెలంగాణకు న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రానికి అదనగా 29 ఐపీఎస్ పోస్టులు కేటాయించాలని అడిగారు. విభజన సమయంలో కేవలం 76 మంది ఐపీఎస్‌లను కేటాయించారని గుర్తు చేశారు. ఐపీఎస్ కేడర్ సమీక్షను వెంటనే చేపట్టాలని అడిగారు. రెండు సమావేశాల్లో సీఎస్ శాంతకుమారి, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, డీజీపీ జితేందర్, ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జితేందర్‌రెడ్డి, నల్గొండ ఎంపీ రఘువీర్‌రెడ్డి, మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి పాల్గొన్నారు.

# మానవ హక్కుల్ని కాలరాశారు

## ఉల్లంఘనల్లో నక్సల్స్ టాప్

## రెండేళ్లలో నక్సల్స్‌ను రూపుమాపుతాం

## తెలంగాణ, ఏపీ, మహారాష్ట్రల పనితీరు అద్భుతం

## వామపక్ష తీవ్రవాద ప్రభావిత

## రాష్ట్రాల సీఎంల సదస్సుల్లో అమిత్ షా వ్యాఖ్య



న్యూఢిల్లీ: దేశంలో మానవహక్కుల్ని నక్సల్స్ దారుణంగా ఉల్లంఘిస్తున్నారని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఆరోపించారు. 2026 మార్చికల్లా నక్సల్స్‌ను అంతంచేస్తామని ప్రకటించారు. నక్సల్స్ ప్రభావిత రాష్ట్రాల్లో భద్రతా పరిస్థితిపై సమీక్ష, నక్సల్స్ ఏరివేతకు ఉమ్మడి వ్యూహం, నక్సల్స్ ప్రభావిత వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి, అందుకు కేంద్రం సాయం తదితర అంశాలపై సోమవారం అమిత్ షా నేతృత్వంలో కీలక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, మహారాష్ట్ర, జార?ండ్, బిహార్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ముఖ్య కార్యదర్శులు, డీజీపీలు, కేంద్ర మంత్రులు, కేంద్ర సాయుధ బలగాల, ఇంటెలిజెన్స్ ఉన్నతాధికారులు హాజరయ్యారు. "దేశంలో గిరిజనులుసహా 8 కోట్ల మంది ప్రజలకు అభివృద్ధి, కనీస సంక్షేమ అవకాశాలు దక్కకుండా నక్సల్స్ దారుణంగా మానవహక్కుల్ని ఉల్లంఘిస్తున్నారు. అటవీ, మారుమూల ప్రాంతాలకు విద్య, ఆరోగ్యం, అనుసంధానత, బ్యాంకింగ్, పోస్టల్ సేవలు అందకుండా అడ్డుకుంటున్నారు. అభివృద్ధికి అవరోధంగా తయారయ్యారు" అని అమిత్ ఆగ్రహం వ్యక్తంచేశారు. "భద్రతాబలగాలు గతంలో రక్షణాత్మక ధోరణిని అవలంభించేవి. ఇప్పుడు దీటుగా సమాధానమిస్తున్నాయి. ఇటీవలికాలంలో బలగాలు ఘన విజయాలను సాధించాయి" అని ఇటీవల ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్‌ను అమిత్ షా పరోక్షంగా ప్రస్తావించారు. " నక్సల్స్‌తో పోరాటం తుది అంకానికి చేరుకుంది. అందరి సహకారంతో 2026 మార్చికల్లా నక్సల్స్‌ను రూపుమాపుతాం. దీంతో దశాబ్దాల సమస్యకు ముగింపు పలుకుతాం. మావోయిస్టుల ప్రభావిత గిరిజన, ఆదివాసీ ప్రాంతాలకు ప్రభుత్వ పథకాల ఫలాలు అందిస్తూనే మౌలిక వసతుల కల్పన, అభివృద్ధిపై దృష్టి పెట్టినప్పుడు నక్సలిజాన్ని అడ్డుకోగలం. పోలీస్ సామర్థ్యాన్ని పెంపొందించడంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర పనితీరు అద్భుతం. ఛత్తీస్‌గఢ్‌లో వామపక్ష తీవ్రవాదాన్ని అణచివేయడంలో గ్రేహౌండ్స్ పైచేయి సాధించింది. 2022 ఏడాదిలో గత 30 ఏళ్లలో ఎన్నడూలేనంతగా వామపక్ష ప్రభావిత హింసకారణంగా మరణాలు వందలోపునకు దిగొచ్చాయి. ఇప్పటిదాకా ఈశాన్య రాష్ట్రాలు, కశ్మీర్, వామపక్ష ప్రభావిత ప్రాంతాల నుంచి 13,000 మంది హింసను వీడి జనజీవన స్రవంతిలో కలిశారు. ఇకనైనా నక్సల్స్ ఆయుధాలు వీడాలి" అని అమిత్ షా పిలుపునిచ్చారు.

**ఛత్తీస్‌గఢ్ విజయం స్ఫూర్తిదాయకం**

"ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం అన్ని నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలలో కొత్త అభివృద్ధి ప్రచారాన్ని ప్రారంభించింది. ఇది రాష్ట్ర ప్రభుత్వ ప్రయోజనాలను గిరిజ నులకు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఛత్తీస్‌గఢ్‌లో ఈఏడాది జనవరి నుంచి ఇప్పటిదాకా 237 మంది నక్సలైట్లు చనిపోయారు. 812 మంది అరెస్టయ్యారు. 723 మంది నక్సలైట్లు లొంగిపోయారు" అని వివరించారు.

**తగ్గిన హింసాత్మక ఘటనలు**

"ఇటీవలికాలంలో నక్సల్స్ హింసాత్మక ఘటనలు గణనీయంగా తగ్గాయి. నక్సల్స్ హింస ఘటనలు 16,463 నుంచి 7,700కి దిగొచ్చాయి. పౌరులు, భద్రతా సిబ్బంది మరణాలు 70శాతం తగ్గాయి. హింస బారినపడిన జిల్లాల సంఖ్య 96 నుంచి 16కు తగ్గింది. తమ పరిధిలో హింసాత్మక ఘటనలు జరుగుతున్న పోలీసు స్టేషన్ల సంఖ్య 465 నుంచి 171కి తగ్గింది. ఇది కేంద్రం, రాష్ట్రాల ఉమ్మడి ప్రయత్నాల ఫలితం. నక్సలిజం రూపుమాపేందుకు తీసుకునే చర్యల పురోగతిని సీఎంలు నెలకోసారి సమీక్షించాలి. డీజీపీలు ప్రతి 15 రోజులకే సమీక్ష జరపాలి" అని అమిత్ సూచించారు.

# హైడ్రాకూ ఓ మొబైల్ యాప్

అధికారులతో చర్చించారు. నాలుగైదు దశాబ్దాల క్రితం, ప్రస్తుతం చెరువుల విస్తీర్ణానికి సంబంధించిన ఉపగ్రహ చిత్రాలను అందించాలని ఎన్ఆర్ఎస్ఏ, ఎస్ఆర్ఎస్‌సీ అధికారులను కోరారు.

**చెరువులకు పూర్వ వైభవం తెస్తాం: రంగనాథ్**

చెరువుల పరిరక్షణతో పాటు వాటికి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు హైడ్రా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగా ఆక్రమణలు కూల్చివేసిన చెరువుల్లో వ్యర్థాలను తొలగించి, పనులు చేపడతామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. మొదటి దశలో సున్నం, అప్పా, ఎర్రకుంట, కూకట్‌పల్లి నల్లచెరువుల పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఔటర్ లోపల ఎన్ని చెరువులున్నాయి..? ఎంత మేర ఆక్రమణలకు గురయ్యాయి..? అన్న లెక్కలూ తేల్చుతామని వెల్లడించారు. శాస్త్రీయ పద్ధతుల ద్వారా ఎఫ్‌టీఎల్ నిర్ధారించాలని, గతంలో నిర్ధారించిన ఎఫ్‌టీఎల్ సరిగా లేని పక్షంలో వాటిని సవరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్ఆర్ఎస్ఏ, ఎస్ఆర్ఎస్ఏ, ఇరిగేషన్ విభాగాల నుంచి 45ఏళ్ల డేటాను సేకరిస్తామని, దాని ఆధారంగా చెరువుల ఎఫ్‌టీఎల్‌ను గుర్తిస్తామని చెప్పారు. హిమాయత్‌సాగర్‌తో ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ గుర్తింపును ప్రారంభించి అదే విధానాన్ని అన్ని చెరువుల విషయంలో పాటించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. చెరువుల ఆక్రమణలపై 2018లో కాగ్ ఇచ్చిన నివేదికను పరిశీలించడంతోపాటు.. ఆక్రమణల గుర్తింపులో పొరపాట్లు లేకుండా చూస్తామన్నారు.

# స్వర్ణాంధ్ర @ 2047 సాకారానికి సహకరించండి

కేబినెట్ ఆమోదం తెలిపినందుకు కృతజ్ఞతలు తెలిపానన్నారు. రాష్ట్రంలో వివిధ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లో రైల్వే శాఖ రూ.73,743 కోట్ల పెట్టుబడులు పెడుతున్నట్లు మంత్రి వైష్ణవ్ తెలిపారని చెప్పారు. ఏపీలోని హౌరా-చెన్నై మార్గాన్ని నాలుగు లైన్లుగా మార్చడం, 73 రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ, మరిన్ని లోకల్ రైళ్లను ప్రవేశపెట్టడం వంటివి ఈ ప్రాజెక్టుల్లో ఉన్నాయని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న రైల్వే జోన్ హామీని ముందుకు తీసుకెళ్లినందుకు కేంద్ర మంత్రికి కృతజ్ఞతలు చెప్పారు. రాష్ట్రంలో లాజిస్టిక్, కమ్యూటర్ మౌలిక వసతుల బలోపేతానికి రైల్వేతో కలిసి పనిచేయడానికి ఎదురు చూస్తున్నామని సీఎం తెలిపారు.

**నేడూ కేంద్ర మంత్రులతో చర్చలు**

మంగళవారం కూడా ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులతో సీఎం చర్చలు జరుపనున్నారు. ఉదయం 11.30 గంటలకు ఉపరితల రవాణా మంత్రి నితిన్ గడ్కరీని కలుస్తారు. అమరావతి ఔటర్ రింగ్‌రోడ్డు, జాతీయ రహదారుల అభివృద్ధికి నిధులు కోరతారు. సాయంత్రం వాణిజ్యం-పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్, పట్టణాభివృద్ధి మంత్రి హర్‌దీపసింగ్ పురీతో సమావేశమవుతారు. రాత్రి 8 గంటలకు హోంమంత్రి అమిత్ షాతో, రాత్రి 11 గంటలకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తోనూ చర్చలు జరుపుతారు.

**ఎంపీల పనితీరు సమీక్షిస్తా..**

సోమవారం రాత్రి టీడీపీ ఎంపీలతో చంద్రబాబు సమావేశమయ్యారు. ప్రతి ఎంపీ పనితీరును సమీక్షిస్తానని చెప్పారు. నియోజకవర్గానికి చేసిన పనులు, పార్లమెంటులో పనితీరు, కేంద్ర నుంచి నిధులు తీసుకురావడంపై వారి పనితీరుకు గ్రేడింగ్ ఇస్తానని తెలిపారు.

# పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని అమలుచేస్తాం: మంత్రి లోకేశ్

యువగళం పాదయాత్రలో తాను ఇచ్చిన ప్రతి హామీని అమలుచేసేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. మారుమూల ప్రాంతాల్లో ఎటువంటి ఆదాయం లేని ఆలయాల్లో ధూప, దీప నైవేద్యాలకు ఇబ్బందిగా ఉందని బ్రాహ్మణులు పాదయాత్ర సందర్భంగా తన దృష్టికి తెచ్చారని, వారికి ఆనాడు ఇచ్చిన మాట ప్రకారం ధూప, దీప నైవేద్య సాయం తాజాగా రూ.10 వేలకు పెంచడం జరిగిందని మంత్రి గుర్తు చేశారు. దాంతో రాష్ట్రంలోని 5,400 చిన్న ఆలయాల్లో ఎటువంటి ఆటంకం లేకుండా భగవంతుడి సేవకు ఆస్కారం ఏర్పడిందని తెలిపారు. అందరి క్షేమం కోరే మనసున్న మంచి ప్రభుత్వం తమదని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

# ప్రజా సేవలో 23 ఏళ్లు

## 'వికసిత్ భారత్'లక్ష్యం కోసం కృషి చేస్తానన్న మోదీ

న్యూఢిల్లీ: వికసిత్ భారత్ లక్ష్యం సాకారమయ్యే వరకు మరింత దీక్షతో, అవిశ్రాంతంగా కృషి చేస్తానని ప్రధాని మోదీ ప్రజలకు హామీ ఇచ్చారు. ఎంతో సాధించినా చేయాల్సింది ఇంకా చాలా ఉందన్నారు. గుజరాత్ సీఎంగా, దేశ ప్రధానిగా ప్రజా ప్రస్థానంలో సోమవారంతో 23 ఏళ్ల ప్రయాణం పూర్తి చేసుకున్న మోదీ సోమవారం ఈ మేరకు 'ఎక్స్'లో పలు పోస్టులు పెట్టారు. ప్రభుత్వాధిపతిగా తనకు బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా, 23 ఏళ్ల ప్రస్థానం పూర్తి చేసుకున్న మోదీని బీజేపీ ప్రశంసల్లో ముంచెత్తింది. 'ముఖ్యమంత్రి, ప్రధానమంత్రిగా ప్రధాని మోదీ ప్రజా జీవితానికి నేటితో 23 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సుదీర్ఘ ప్రజా సేవ ప్రయాణం ఒక వ్యక్తి తన జీవితాంతం దేశం, ప్రజల సంక్షేమం కోసం ఎలా అంకితం చేయగలడనే అపూర్వ అంకితభావానికి, సజీవ చిహ్నం'అని హోం మంత్రి అమిత్ షా 'ఎక్స్'లో పేర్కొన్నారు. 2001 అక్టోబర్ 7న మోదీ మొట్టమొదటిసారిగా గుజరాత్ సీఎంగా ప్రమాణం చేశారు. 2014లో ప్రధానిగా పగ్గాలు చేపట్టక మునుపు సీఎం పోస్టులో 13 ఏళ్లపాటు కొనసాగారు. ఈ ఏడాది జూన్‌లో మూడో విడత ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు.

# తెలంగాణను ఏం చేద్దాం అనుకుంటున్నవ్ స్వామి?: సీఎం రేవంత్‌పై కేటీఆర్



హైదరాబాద్: తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శలు గుప్పించారు. తెలంగాణకు గుండెకాయ వంటి హైదరాబాద్‌ను కాపాడుకోవటం చేతకాక, సామాన్యులపైకి బుల్డోజర్స్ పంపి.. భయాన్ని సృష్టిస్తున్నారని మండిపడ్డారు. తీరా చూస్తే హైడ్రా హడావిడీతో రాష్ట్రానికి వచ్చే ఆదాయం పడిపోయిందన్నారు. హైడ్రా కారణంగా రెండు నెలల్లో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ పడిపోయిందని తెలిపారు. రిజిస్ట్రేషన్లు పడిపోయాయని, ఆదాయం తగ్గిపోయిందని కేటీఆర్ విమర్శించారు. కొత్తగా ఆదాయం సృష్టించకపోయినా ఫర్వాలేదుగానీ, ఉన్నది ఊడగొడుతున్నారని దుయ్యబట్టారు. సామాన్యులు కొనుగోలు, అమ్మకం లేనిది బూమ్ ఎట్లా వస్తది? ఆదాయం ఎట్లా పెరుగుతుందని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని అసలేం చేద్దామనుకుంటున్నారంటూ ప్రశ్నించారు.



## బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారు

జనసముద్రం అక్టోబర్ 7 బ్యూరోచీఫ్ టి .జి ఎ.పి

ఈరోజు భద్రాచలం గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ ఈవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వెంకట్రావు మాట్లాడుతూ ముందుగా రాష్ట్ర ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. బతుకమ్మ చీరల పంపిణీ ద్వారా పేద ప్రజల0దరూ పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వకానుకగా బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ప్రభుత్వంఏర్పాటు చేసిందని. ప్రజలందరూ వినియోగించుకోవాల్సిందిగా ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్న తాధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది, స్థానిక కాంగ్రెస్ లీడర్స్, యూత్ మహిళా కాంగ్రెస్ లీడర్స్ పాల్గొన్నారు.



## ప్రజావాణి 60 ఫిర్యాదులు అందాయి.

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనసముద్రం న్యూస్

సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (60) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి మరియు జిల్లా రెవిన్యూ అధికారి హరిప్రియకి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.



## ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

జనసముద్రం. ప్రతినిధి పి శ్రీనివాస్: అమనగల్ పట్టణంలోని మార్కండేయ కొండపైన వెలిసినటువంటి దేవి నవరాత్రులు ఐదవ రోజు అమ్మవారి మహా చండీ దేవి అవతారము పూజా కార్యక్రమంలో ఆమనగల్ మండల ఎంపిడివో. కుసుమకుమారి మాధురి .సందర్శించి అమ్మవారి దర్శనం చేసుకొని వారి ఆశీస్సులు పొందినారు ఈ సందర్భంగా మార్కండేయ దేవాలయ కమిటీ మహిళా సభ్యులు. ఎంపీడీవో మేడమ్సన్మానం చేసినారు ఈ కార్యక్రమంలో మహిళ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు అధ్యక్షులు ఎంగిలి బాలకృష్ణ. యాదగిరి. గాజుల శ్రీను.అప్పం శీను. ఎంగలి రమేష్. రవి చెరకు రవి. నిరంజన్. అలివేలు. శ్రీలత. ఎంగలి రమ్యశ్రీ. లీలావతి. పెంటమ్మ. సుజాత. స్వాతి. సువర్ణ. తదితరులు పాల్గొన్నారు



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

జనసముద్రం న్యూస్ ప్రతినిధి కరీంనగర్ జిల్లా

హుజురాబాద్: హుజురాబాద్ నాగార్జున మిల్క్ ప్రోడక్ట్ డైరీలో హైదరాబాదు రూట్ డ్రైవర్ గా పని చేసే రవి ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న నాగార్జున మిల్క్ ప్రోడక్ట్ డైరీ యాజమాన్యం మానవతా దృక్పథంతో డ్రైవర్ కుటుంబానికి తమ వంతు సహాయంగా రూ, 40,000 డైరీ మేనేజింగ్ డైరెక్టర్ పుల్లూరి ప్రభాకర్ రావు ఆలోచన మేరకు సోమవారం డైరీ సీఈవో కృష్ణ ప్రసాద్, డైరీ ఏజీఎం ఆకునూరి సుధాకర్ ల చేతుల మీదుగా మృతుడు రవి భార్య, కుమారుడికి రూ. 40,000 నగదును అందజేశారు. పెద్ద మనసుతో తమ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకునేందుకు ముందుకు వచ్చి నగదు అందజేసిన డైరీ యజమాన్యం కు, సిబ్బందికి మృతుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ సంపత్, సదానందం తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే మదన్ మోహన్ ఎంపీ సురేష్ శేట్కార్ ఆధ్వర్యంలో గాంధారి మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకార మహోత్సవం



జనసముద్రం న్యూస్ గాంధారి అక్టోబర్ 7 గాంధారి మండల కేంద్రంలో గల మారుతీ ఫంక్షన్ ఫంక్షన్ హాల్ నందు స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ ఎంపీ సురేష్ శేట్కార్, కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గాంధారి మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం. చేశారు మార్కెట్ కమిటీ చైర్మన్ గా బండారి పరమేశ్వర్ వైస్ చైర్మన్ గా ఆకుల లక్ష్మణ్ గాంధారి మండలాలకు చెందిన నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ లగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన మాట్లాడుతూ ముందుగా గాంధారి మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ ప్రమాణ స్వీకారానికి విచ్చేసిన రైతులకు, అధికారులకు, కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు, నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ చైర్మన్,డైరెక్టర్లకు అభినందనలు. తెలిపారు .వీరి ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ అభివృద్ధి చెంది రాష్ట్రంలోని ఉన్నతమైన స్థాయికి రావాలని కొద్దీ రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయి. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను కార్యకర్తలే ఎమ్మెల్యే అక్కడికక్కడే సమస్యలు పరిష్కరించాలి. ప్రజలకు పార్టీ చేస్తున్న కార్యక్రమాలను వివరించాలి. రుణమాఫీ పై ఎటువంటి అపోహలు పెట్టుకోవద్దు, అర్హులైన ప్రతి ఒక్కరికి రుణ మాఫీ వస్తుంది. గాంధారి మండలానికి క్రీడా మైదానం తీసుకువచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది. 10 యేండ్లు పరిపాలించిన బి ఆర్ ఎస్ పార్టీ గాంధారి మండలం కోసం ఏం చేసింది నాయకులు సంపాదించుకోవడం తప్ప మండలాన్ని అభివృద్ధి చేయలేదు. కాంగ్రెస్ పార్టీ వచ్చిన అతి తక్కువ కాలం లోనే బుగ్గ గండి వద్ద ఆగిపోయిన రోడ్డు పనులను ప్రారంభించడం జరిగింది. కాటేవాడి రోడ్డు, కర్ణం గడ్డ తండా రోడ్డు, ముఖ్యంగా గాంధారి మండలం పంటలతో కళకళలడాలని కాటేవాడి, గుజ్జుల్ (పాకేజీ 22) పూర్తి కావాలని నిత్యం శ్రమిస్తున్నాను. మొన్నటికి మొన్న సర్వాపూర్ గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్త చనిపోతే నా నెల జీతాన్ని ఇచ్చి వారికి ఇల్లు కట్టిస్తున్నాను. అది గిట్టని కొందరు దద్దమ్మలు కాకి కూతలు కూస్తున్నారు. గాంధారి మండలం లో ఉన్న కాయితీ మరియు ఎస్టి సోదరులకు మంచి పదవులు ఇప్పిచ్చే బాధ్యత తీసుకుంటాను. త్వరలోనే గాంధారి మండల కేంద్రంలో 40 లక్షలతో సీసీ, డ్రైనేజీ పనులను ప్రారంభించబోతున్నాం. అందరూ నాయకులు కలిసి కట్టుగా పనిచేసి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపియ్యా లాని ఆయన కోరారు

## దసరా కానుకగా నేతన్నలకు యార్న్ డిపో మంజూరు

**చేనేత కార్మికుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం..**

**మాట మీద ఉండేది కాంగ్రెస్సే..**

**గత బిఆర్ఎస్ పాలకులు నేత కార్మికులను మోసం చేశారు..**

**యార్న్ డిపోతో వేలాదిమంది**

**కార్మికులకు ప్రయోజనం..**

**కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు**



జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి:

సిరిసిల్ల నేత కార్మికులు గత 30 ఏళ్లుగా ఎదురు చూస్తున్న యార్న్ డిపో దసరా కానుకగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. వేములవాడలో యార్న్ డిపో మంజూరు తో సిరిసిల్లలో వేలాది మంది కార్మికులకు ప్రయోజనం కలుగనుందని ఉందని తెలిపారు.సోమవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ సిరిసిల్ల నేత కార్మికుల 30 ఏళ్ల కల కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ పాలకులు సిరిసిల్లలో యార్న్ డిపో ఏర్పాటు చేస్తామంటూ ప్రగల్బాలు పలికారని మండిపడ్డారు. మాజీ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ఆ విషయాన్ని ఏమాత్రం పట్టించుకోలేదని ఆరోపించారు. యార్న్ డిపో మంజూరు చేయించలేక పూర్తిగా వైఫల్యం చెందారని విమర్శించారు. గత బిఆర్ఎస్ పాలకులు నేత కార్మికులను ఓట్ల కోసం వాడుకున్నారు తప్ప వారి ప్రయోజనాలు ఏనాడు పట్టించుకోలేదని మండిపడ్డారు నేత కార్మికుల కష్టాలను చూసి రాష్ట్ర ముఖ్యమంత్రి వారి సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. అలాగే విద్యుత్ బిల్లుల బకాయిని కూడా తీర్చారని తెలిపారు. గత బిఆర్ఎస్ పాలకులు 10 ఏళ్ల కాలంలో సాధించినది కాంగ్రెస్ ప్రభుత్వం పది నెలల్లోనే యార్న్ డిపో మంజూరు చేసి నేత కార్మికుల కల నెరవేర్చిందని స్పష్టం చేశారు. యార్న్ డిపోను వేములవాడలో ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, డిపో ఏర్పాటుకు తక్షణం 50 కోట్ల రూపాయలు కేటాయించిందని వెల్లడించారు. వేలాది కార్మికులకు ఇబ్బందులు తప్పుతాయని, ఉచితంగా యార్న్ లభించడంతోపాటు చేతినిండా పని దొరుకుతుందని తెలిపారు. గతంలో నేత కార్మికులు యార్న్ కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లి నానా ఇబ్బందులు పడేవారని, ఆ ఇబ్బందులు పడకుండా కాంగ్రెస్ ప్రభుత్వం యార్న్ డిపో మంజూరు చేసిందని చెప్పారు. యార్న్ డిపో మంజూరు తో బతుకమ్మ సంబరాలు, దసరా పండుగను నేత కార్మికులు మరింత ఘనంగా వారి ఇళ్లలో వెలుగులు నిండేలా జరుపుకుంటారని వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. ఇందుకోసమే బతుకమ్మ, దసరా పండుగను కార్మికులు వైభవంగా జరుపుకోవాలని ప్రభుత్వం యార్న్ డిపో మంజూరు చేసిందని తెలిపారు. నేత కార్మికులకు టెస్కో ఆధ్వర్యంలో క్రెడిట్ పై యార్న్ ను ఇవ్వడంతో పాటు ఉత్పత్తి అయిన వస్త్రాన్ని సైతం టెస్కోనే కొనుగోలు చేయనుందని తెలిపారు. దీంతో ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్న వేలాది మంది కార్మికులకు ఎంతో లాభం కలుగుతుందని వెలిచాల రాజేందర్ రావు హర్షం వ్యక్తం చేశారు. వేములవాడ కేంద్రంగా యార్న్ డిపో మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, ఇందుకు ప్రత్యేకంగా కృషి చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో పాటు ఎమ్మెల్యేలకు వెలిచాల రాజేందర్ రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**దౌడపల్లి ప్రభుత్వ పాఠశాల 2004-05న బోధించిన ఉపాధ్యాయులకు**

**స్వాగతం పలికిన విద్యార్థిని విద్యార్థులు**






ఖానాపూర్ నియోజకవర్గం

జన సముద్రం న్యూస్ అక్టోబర్ 7 ఆనందమో ఆహ్లాదమో ఆశ్చర్యమో చిరు స్వప్నాల లోకంలో ప్రయాణించిన ఆ బాల్యం చాలా విలువైనది అని తెలుసుకునేందుకు దౌడపల్లి ప్రభుత్వ ప్రజా పరిషత్ పాఠశాలలో చదివిన విద్యార్థులు నేర్పిన ఉపాధ్యాయులను అ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు చెదు అనుభవాలు చెదిరిపోయినవి.అపురూపమైన ఆనాటి అమూల్యమైనవి 20 వసంతాల వెనుక దాగిన ఆత్మీయత ఆదివారం జరిగిన చిన్ననాటి చదివిన మిత్ర బృందం ఆహ్వానించుకున్నారు. స్నేహ పరిమళాలతో ఆనందంగా పసి ప్రాయపు జీవన ఉషోదయపు వాకిళ్ళలో జ్ఞాన బీజాలెన్నో చల్లుతూ అక్షరాల ఆలింగనంతో నిత్యం ప్రకాశించే ఈ జ్యోతులకు కుసుమ వందనాలు. చిన్ననాటి స్నేహితులు. ఒకేచోట చదువుకుని పదో తరగతి పూర్తయ్యాక పలు రంగాలలో ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడగా, మరికొంత మంది వ్యాపారం, ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. ఆదివారం స్థానిక లక్షెటిపేట్ పట్టణంలోని కె ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 2004- 2005 దౌడేపల్లి పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. ఆత్మీయ పలకరింపులు,ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు చెప్పిన నాటి గురువులను పూర్వ విద్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మానించారు అనంతరం పూర్వ విద్యార్థులు అందరూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. వివిధ వృత్తులలో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలలో కలసి తిరిగి తమ అనుబంధాలను స్మరించుకున్నారు. తమ విద్య, వైవాహిక, ఉద్యోగ జీవిత విశేషాలు కుటుంబ నేపథ్యాల విషయాల గురించి ఒకరికొకరు తమపిల్లలు చదువుల గురించి వివరాలు చెప్పుకుంటూ ఎంతో ఆనందోత్సాహాలతో గడిపారు. ఏ వ్యక్తికైనా తల్లి మొదటి గురువు తదుపరి విద్యను బోధించిన గురువు రెండవ గురువని విద్యార్థులు అన్నారు. నవ మాసాలు మోసి కనిపించినది తల్లి అయితే,భాహ్య ప్రపంచాన్ని గురించి,భాష,భావన,క్రమశిక్షణ, మంచి నడవడిక తెలియజేసేది గురువు.గురువు అనేవాడు సన్మార్గంలో నడిపించేవాడు, గురువే ఆదిమూలమని విద్యార్థులు ఈ సమావేశంలో తెలిపారు.ప్రధానోపాధ్యాయులైన జి సి సూర్య కుమారి మేడం గారు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని,విద్యార్థులు ప్రధానోపాధ్యాయ శ్రీ జి సి సూర్యకుమారి మేడం గారిని ఘనంగా సన్మానించి సత్కరించారు .అలాగేఉపాధ్యాయ బృందాన్నికూడా శాలువాతో సన్మానించి సత్కరించారు.అలాగే విద్యార్థులు కూడా ఉపాధ్యాయ బృందాన్ని ఘనంగా సత్కరించారు. విద్యార్థిని, విద్యార్థులు ఎక్కడో నలుమూలగా ఉండే వారిని ఏకీకృతం చేసి వారి సమాచారాన్ని సేకరించి ఒక వేదిక మీద ఏర్పాటుకు కృషి చేసినందుకు ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి సి సూర్య కుమారి మేడం ఉపాధ్యాయులు రాజేశం, మధుసూదన్, సత్తయ్య, శంకరాచార్యులు నాగేశ్వరరావు, లక్ష్మణ్ రామన్న రజిత మేడం గిరిధర్, సత్యం, పూర్వ 2004-05 సంవత్సర విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మునగాలలో తక్షణమే వీధిలైట్లు ఏర్పాటు చేయాలి

**మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.**

**సోషల్ వర్కర్, మునగాల గంధం సైదులు**



మునగాల ప్రతినిధి జన సముద్రం న్యూస్ మునగాల మండల కేంద్రంలో తక్షణమే వీధిలైట్లు ఏర్పాటు చేయించాలని ఈరోజు నేను గ్రీవెన్స్ డే లో తాసిల్దార్ మరియు మునగాల గ్రామ ప్రత్యేక అధికారి ఆంజనేయులు కి వినతిపత్రం అందజేయడం జరిగింది.గత కొన్ని నెలల నుంచి వీధిలైట్లు వెలగక పోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి వేళల్లో కుక్కలు స్వైర విహారం చేస్తూ ఉండటంతో చీకట్లో ప్రజల మీదకు ఎగబడుతు కరుస్తూ ఉన్నాయి. మరో రెండు మూడు రోజుల్లో గ్రామంలో శ్రీ కనకదుర్గమ్మ జాతర ఉన్నందున ప్రభ బండ్లు, అమ్మవారు ఇంటింటికి వచ్చి పసుపు, కుంకుమలు స్వీకరించే కార్యక్రమం ఉన్నందున ఆ తర్వాత దసరా, దీపావళి పండుగలు ఉన్నందున తక్షణమే వీధిలైట్లు ఏర్పాటు చేయించాలని వినతి పత్రం అందజేయడం జరిగింది.

## తాగిన మైకంలో ఉరి వేసుకొని మహిళ ఆత్మహత్య



జనసముద్రంన్యూస్:లక్షెట్టిపేట:అక్టోబర్ 07: మండలంలోని చెల్లంపేట గ్రామానికి చెందిన జైనేని భీమక్క (35) ఆదివారం మధ్యాహ్నం తాగిన మైకంలో భర్తతో గొడవపడి ఇంట్లో సీలింగ్ ఫ్యానుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు అదనపు ఎస్సై రామయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అదనపు ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం, భీమక్కకు చెల్లంపేట గ్రామానికి చెందిన జైనేని రవితో 20 ఏండ్ల క్రితం వివాహం కాగా పిల్లలు పుట్టలేదన్నారు. ఇద్దరు కూలీ పని చేసుకుంటూ బ్రతుకుతున్నారన్నారు. ఇద్దరు ప్రతిరోజు అతిగా మద్యం సేవించి గొడవపడుతారని, మృతురాలు తాగిన మైకంలో భర్తపై చేయి చేసుకుంటుందని చెప్పారు. అదే క్రమంలో ఆదివారం ఉదయం నుండే ఇద్దరు తప్పతాగి గొడవపడటంతో పాటు మృతురాలు తన భర్తను కొట్టి రూమ్ లోకి వెళ్లి గడియ పెట్టుకొని చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుని చనిపోయిందన్నారు.మృతుని తమ్ముడు చేదం రాజన్న ఫిర్యాదు మేరకు అదనపు ఎసై రామయ్య కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.



## బట్టి గారి హామీ ఏమయింది సిపిఎం

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర అక్టోబర్ 07,

వరదల్లో కొట్టుకుపోయిన తొర్లపాడు తొండల గోపారం రోడ్డును గౌరవ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారు పరిశీలించి ప్రమాదకరంగా ఉన్న ఈ రోడ్డును వెంటనే మరమ్మత్తు చేయిస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. రద్దీగా ఉండే ఈ రోడ్డుపై ఇప్పటికే పలువురు ప్రమాదాలకు గురయ్యారు కావున అధికారులు వెంటనే స్పందించి ఈ రోడ్డును రిపేర్ చేయించాలని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు శీల నరసింహారావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి మందా సైదులు మండల నాయకులు మద్దాల ప్రభాకర్ ఓట్ల శంకర్రావు తేలపోలు రాధాకృష్ణ పల్లికంటి విల్సన్ చేబ్రోలు బాబురావు తదితరులు రోడ్డును పరిశీలించారు



## సుందరగిరి లో ఘనంగా యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

**- రాహుల్ భవిష్యత్తులో మరేంతో ఉన్నత స్థాయి చేరుకోవాలని ఆకాంక్ష**

చిగురుమామిడి(జన సముద్రం న్యూస్ ప్రతినిధి):కరీంనగర్ జిల్లా చిరుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పడాల రాహుల్ జన్మదిన వేడుకలను యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రెడ్డి యాదగిరి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కంది తిరుపతిరెడ్డి మాట్లాడుతూ పడాల రాహుల్ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని, రాహుల్ కు మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని కోరారు.యువత రాజకీయాల్లోకి రావాలని,పనిచేసే ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని చెప్పారు.కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణతో యువత పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు ఠాగూర్ నరేందర్ సింగ్,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు మొహమ్మద్ షాబుద్దీన్,గ్రామ శాఖ అధ్యక్షుడు ఎలగందుల లక్ష్మణ్,సోషల్ మీడియా మండల అధ్యక్షుడు బోయిని వేణుగోపాల్,మండల ఉపాధ్యక్షుడు గట్టు ప్రశాంత్,మండలం యూత్ నాయకులు జిల్లెల రమేష్ ,వర్కోలు సంతోష్, గొట్టే రవిబాబు, యువజన గ్రామ అధ్యక్షులు రానా ప్రతాప్ సింగ్,ఎలగందుల శివకుమార్ , గందె రాజయ్య,శివ,సందీప్,యూత్ నాయకులు, పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



## నర్సంపేట ఎల్లమ్మ తల్లి గుడి ఆవరణం లో కాటమయ్య రక్ష(సేఫ్టీ కిట్టు )ట్రయినింగ్ పోగ్రామ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 7

వరంగల్ జిల్లా నర్సంపేట నర్సంపేట వరంగల్ జిల్లా గౌడ జన హక్కుల పోరాట సమితి. మోకు దెబ్బ వ్యవస్థాపక అధ్యక్షులు, గౌడ సంఘాల సమన్వయ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్,, ఏలికట్టే విజయ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నర్సంపేట ఎల్లమ్మ తల్లి గుడి ఆవరణంలో కాటమయ్య రక్ష (సేఫ్టీ కిట్ ) ట్రైనర్ బుర్ర శ్రీనివాస్ ధర్మారావుపేట గ్రామ గౌడ్ లకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది....ఈ కార్యక్రమలో ఎక్సైజ్ శాఖ సిబ్బంది నాగరాజు పాల్గొన్నారు,ఎలికట్టే విజయ్ కూమర్ గౌడ్ మాట్లాడుతు... కళ్ళు గిసే ప్రతి గీత కార్మికునికి ఈ సేఫ్టీ కిట్టు ప్రభుత్వం అంద చేస్తుంది అని, ప్రభుత్వం గీత కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్స్ ను నియమించి గౌడ కార్పొరేషన్ కు ఐదు వేల కోట్ల బడ్జెట్ ను కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు ... ఈ కార్యక్రమంలో పూజారి కుమారస్వామి గౌడ్ బత్తిన ఆనందం గౌడ్ ముంజాల సంజీవ గౌడ్ ఆకుల ఉపేందర్ గౌడ్ తండ గుట్టయ్య గౌడ్ తండా రమేష్ గౌడ్ తండ కృష్ణయ్య గౌడ్ ఇల్లందుల బాలరాజు గౌడ్ ఇల్లందుల వెంకన్న గౌడ్ ఇల్లందుల సుధాకర్ గౌడ్ బత్తిని నరసయ్య గౌడ్ గౌని వెంకన్న గౌడ్ బత్తిని యాదగిరి గౌడ్ బొల్లికొండ శీను గౌడ్ ఎలికట్టే రమేష్ గౌడ్ పాల్గొన్నారు

# అక్టోబర్ 9 కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 7 జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఈ నెల 9న హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయ అభ్యర్థులకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందజేసే నియామక పత్రాల కార్యక్రమానికి వెళ్లేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఈనెల 9వ తేదీన ఎల్.బి స్టేడియంలో జరిగే నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయుల నియామక పత్రాలను అందజేసే కార్యక్రమం పై జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ తో కలిసి, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో డి.ఎస్సీ. నోటిఫికేషన్ ద్వారా ఎంపికైన 376 మంది నూతన ఉపాధ్యాయులకు ఈనెల 9న నియామక పత్రాలను అందజేయడం జరుగుతుందని అందుకు అభ్యర్థులు ఒకరోజు ముందస్తుగా జిల్లా హెడ్ క్వార్టర్ కి వచ్చే విధంగా చూడాలని, వారికి అవసరమైన వసతి ఏర్పాట్లను చేయాలని, అభ్యర్థులను హైదరాబాదు ఎల్.బి స్టేడియంకు చేరవేయడానికి 8 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడంతో పాటు అల్పాహారం, భోజన సదుపాయాలు ఏర్పాటు చేయాలని ప్రతి బస్సులో ఒక పోలీస్,రెవెన్యు, మెడికల్ సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకోవాలని, పర్యవేక్షణకై లైజన్ అధికారులను నియమించాలన్నారు. జిల్లా నుండి బయలుదేరిన బస్సుల యొక్క ట్రాకింగ్ ప్రక్రియ మొత్తాన్ని చూసుకోవాల్సిందిగా ఈ.డీస్ట్రిక్ మేనేజర్ కు సూచించారు. ఈ సమీక్షలో అదనపు ఎస్పీ చెన్నయ్య, జెడ్.పి.సీ.ఈ.ఓ నర్మద,డి.పి.ఓ హరిప్రసాద్,ట్రైబల్ వేల్ఫేర్ అధికారి సైదా, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మురళీధర్, జిల్లా విద్యాధికారి రాజేశ్వరరావు, మహబూబాబాద్ తహసీల్దార్ భగవాన్ రెడ్డి, ఈ.డిస్ట్రిక్ట్ మేనేజర్ ప్రశాంత్, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చుక్కల ఉదయ్ చందర్ త్రిపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన

### మంత్రివర్యులు సీతక్క ఎమ్మెల్యే మురళి నాయక్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 7

మహబూబాబాద్ పట్టణ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ న్యాయవాది రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి లిచుక్కల ఉదయ్ చందర్ గుండెపోటుతో మరణించగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన లిశిశు సంక్షేమశాఖ %డ% గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు ధనసరి సీతక్క , అలాగే మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ మంత్రివర్యులు సీతక్క ఎమ్మెల్యే మాట్లాడుతూ చుక్కల ఉదయ్ చందర్ మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరమని వారి యొక్క మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని అలాగే ఈ మహబూబాబాద్ నియోజకవర్గం ఒక గొప్ప నాయకుడిని , కోల్పోయిందన్నారు రాజకీయాలలో ఉదయ్ అన్న తో 20 సంవత్సరాల అనుబంధం ఉందని ఎప్పుడు వచ్చినా అక్క అని ఆప్యాయతగా పలకరించే ఉదయ్ అన్న అనతి కాలంలోనే ఎంతో గొప్ప పేరు ప్రతిష్టలు సంపాదించుకున్నరు ఉదయ్ అన్నగారు ఈరోజు మన మధ్యలో లేకపోవడం చాలా విషాదకరంఈ కుటుంబానికి అన్ని విధాలుగా అన్నదండగా నిలుస్తామని ఎవరు గానీ అధైర్యపడవద్దని ఎప్పుడు మీ వెంట కాంగ్రెస్ ప్రభుత్వం గానీ మేము గాని అన్నివేళలా మీకు సహాయ సహకారాలు అందిస్తామని వారికి భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ అర్బన్ అధ్యక్షులు పట్టణ పలు వార్డుల కౌన్సిలర్లు మైనార్టీ జిల్లా అధ్యక్షులు పట్టణ పలు వార్డుల నాయకులు జిల్లా సీనియర్ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

**-జన్నారం మండల గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**-ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక తరలించకూడదని ఎమ్మెల్యే హెచ్చరిక**

**ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**





ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 07, ఖానాపూర్ నియోజక వర్గంలోని జన్నారం మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే మాట్లాడుతూప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, జన్నారం మండలంలోని పలు గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి పరచడమే ప్రభుత్వ లక్ష్యమని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. సోమవారం జన్నారం మండలంలోని కామన్ పల్లి, పొన్కల్, తపాలాపూర్, చింతగూడా, గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రైమరి హెల్త్ సెంటర్లు, సిసి రోడ్లు, డ్రైనేజ్, పనులకు శంకుస్థాపన చేశారు. అదే విధంగా మండల కేంద్రంలో అటవీ శాఖ కార్యాలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన ఎఫ్బిఓ, ఎఫ్ఎస్ఓ భవనాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని పేర్కొన్నారు. త్వరలో అటవి శాఖమంత్రి కొండా సురేఖ, అదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క జిల్లాలో పర్యటిస్తారని అన్నారు. కవ్వాల్ టైగర్ జోన్ లోని జంతువులు, చెట్లను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని అన్నారు. జన్నారం మండల పలు గ్రామాలలో ఇటుకల తయారీకి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుకను ట్రాక్టర్ ద్వారా గోదావరి నది వాగులు కవ్వాల్ అటవీశాఖ పరిధిలలో నుండి ఇసుక తరలించడం ద్వారా గ్రామాలలో ఉన్న చెరువులు, బావులలో నీరు ఉండకుండా పోవడంతో భూగర్భ జలాలు అడుగంటి పోతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మండల ఎంపీడీవో ఆఫీసులో సద్దుల బతుకమ్మ వేడుకలలో భాగంగా ఆడపడుచులకు బతుకమ్మ చీరలు ఖానాపూర్ ఎమ్మెల్యే, జన్నారం మండల తాసిల్దార్ రాజగోపాల్ రెడ్డి, మండల ఎంపీడీవో శశికళ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జన్నారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముజపర్ అలీ ఖాన్, ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, కాంగ్రెస్ పార్టీ జన్నారం మండల ఇంచార్జ్ మిక్కిలినేని రాజశేఖర్ రెడ్డి, ఏనుగు సుభాష్ రెడ్డి, గుర్రం మోహన్ రెడ్డి, అటవీ శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# డీజే లపై ప్రభుత్వం విధించిన ఆంక్షలు ఎత్తివేయాలి

**డీజే ల నిషేధంతో డిజే యజమానులు ఉపాధి కోల్పోయి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి**

**లక్షల రూపాయలు అప్పులు తెచ్చి డీజే ల వ్యాపారం పెట్టాం**

**డిజెలకు అనుమతులు ఇచ్చి మా కుటుంబాలను ఆదుకోవాలి.... డీజే యజమానుల సంఘం కోదాడ డివిజన్ అధ్యక్షులు లింగస్వామి**

**కోదాడలో డీజే యజమానుల భారీ శాంతి ర్యాలీ**




మునగాల ప్రతినిధి జన సముద్రం న్యూస్ డీజే లపై ప్రభుత్వం విధించిన ఆంక్షలు ఎత్తివేయాలని డీజే యజమానుల సంఘం కోదాడ డివిజన్ అధ్యక్షులు లింగస్వామి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు సోమవారం కోదాడ పట్టణంలో డీజే యజమానుల సంఘం ఆధ్వర్యంలో భారీ శాంతి ర్యాలీ నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ డీజే లపై ప్రభుత్వం నిషేధం విధించడంతో డీజే యజమానులు ఉపాధి కోల్పోయి వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు లక్షల రూపాయలు అప్పులు తెచ్చి డీజే వ్యాపారాన్ని పెట్టుకున్నామని ప్రభుత్వం అర్ధాంతరంగా డీజే లపై నిషేధం విధించడంతో అప్పుల భారంతో కొట్టుమిట్టాడుతున్నామని ఉన్న ఆస్తులు అమ్ముకున్న అప్పులు తీరవని వాపోయారు తక్కువ శబ్దంతో డీజే లు పెట్టుకునే అవకాశాన్ని కల్పించాలని ప్రభుత్వం ఇచ్చే నిబంధనలకు కట్టుబడి తిరిగి వ్యాపారం చేసుకుంటామని అభ్యర్థించారు దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో డీజె లు నిషేధించడం అన్యాయం అన్నారు ఈ విషయంపై మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి లను కలిసేందుకు వెళుతున్న తమను పోలీసులు అరెస్టు చేయడం బాధాకరమన్నారు.ఇప్పటి కైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తమను గుర్తించి, డీజేల నిషేధం వెంటనే ఎత్తివేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలోగౌరవ అధ్యక్షులు వేణు ,ఓం శీను ఉపాధ్యక్షులు వజీర్ కోశాధికారి బంగారు, తులస,కార్యదర్శి పండు,పసుపులేటి నవీన్ కుమార్, సిద్దు , సలహాదారులు జానీ, నరేష్, వివిధ మండలాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మరియు మూడు వందల మంది డీజే కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# అక్రమంగా తరలిస్తున్న పీడిఎస్ బియ్యం పట్టివేత



జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ప్రతినిధి

హుజురాబాద్: హుజురాబాద్ పట్టణ శివారులోని సిర్సపల్లిక్రాస్ రోడ్ వద్ద సోమవారం అక్రమంగా తరలిస్తున్న 10.5 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యంను పోలీసుల తనిఖీల్లో పట్టుకున్నట్లు హుజురాబాద్ టౌన్ సిఐ తిరుమల్ గౌడ్ తెలిపారు. పట్టుబడిన రేషన్ బియ్యం విలువ రూ.18,900 ఉంటుందని, రేషన్ బియ్యంతో పాటు వాటి తరలింపుకు ఉపయోగించిన ఆటోను సీజ్ చేసి బియ్యం తరలిస్తున్న శంకరపట్నం మండలం మెట్టుపల్లికి చెందిన అంగిడి సుధాకర్, హుజురాబాద్ మండలం పోతిరెడ్డి పేటకు చెందిన రేవల్లి తిరుపతి, చేల్పూరు గ్రామానికి చెందిన మణెమ్మ అనే ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తిరుమల్ గౌడ్ తెలిపారు.

# మృతురాలు వట్టం సమ్మక్కకు నివాళులర్పించిన "ఆత్రం భుజంగరావు" మానవ హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు

ఖానాపూర్ నియోజకవర్గం జన సముద్రం న్యూస్ అక్టోబర్ 7

ఈ రోజు కొత్తగూడ మండల కేంద్రం గోపాలపురంలో తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ వారి మాతృమూర్తి వట్టం సమ్మక్క ఇటీవల అనారోగ్యంతో మరణించగా సమ్మక్క దశదినకర్మ కు హాజరై వారి చిత్ర పటం వద్ద నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపిన మానవ హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఆత్రం భుజంగ్ రావ్ ఈ కార్యక్రమంలో శ్రేణులు తదితరులు పాల్గొన్నారు



# హౌసింగ్ బోర్డు కాలనీలో అన్న దానం

జన సముద్రం జిల్లా ప్రతినిధి:భువనగిరి పట్టణ%శీ% లోని స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీ లో బింగి నరేష్ గారి ఆధ్వర్యంలో భక్తులు కు అన్న దాన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో ముఖ్య అతిగా కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్ పాల్గున్ని అన్న దాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తు భువనగిరి పట్టణ మరియు పరిసరాల ప్రాంత వాసులు ఆ అమ్మ వారి ఆశీస్సులు ఉండాలి అని కోరుకున్నారు ఈ కార్యక్రమం లో వార్డ్ కౌన్సిలర్ ఈరాపాక నర్సింహా. సాయి. భారత్. యూత్ సభ్యులు పాల్గున్నారు .



# పారిశుద్ధ కార్మికునికి ఆర్థిక సహాయం అందించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పిట్టల నాగరాజ్

మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ 07:

మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ రోహిత్ ఆదేశాల మేరకు మల్కాజ్గిరి నియోజకవర్గంలోని వినాయక్ నగర్ డివిజన్లో మల్కాజ్గిరి మున్సిపల్ పారిశుద్ధ కార్మికుడిగా పనిచేస్తున్న ఓ కుటుంబానికి ఆర్థిక సహాయం 6000 లు అందించిన పిట్టల నాగరాజు ఈ సందర్భంగా పిట్టల నాగరాజు మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అనే సంకల్పంతో ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి ఇలాంటి వాళ్లను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# జీవనోపాధిని కోల్పోతున్న మత్స్యకారులు

## భయభ్రాంతులకు గురి చేస్తున్న దళారులు

## ఎన్నికలు నిర్వహించని మత్స్యశాఖ అధికారులు

మునగాల ప్రతినిధి జన సముద్రం న్యూస్

సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలం బేతవోలు గ్రామంలోని ముదిరాజులు మరియు బెస్తలు కలిసి సుమారుగా 600 మంది పైగా మత్స్యకారులు ఉన్నారు. 2018 నుంచి నేటి వరకు ఎలాంటి మత్స్యశాఖ ఎన్నికలు గాని జీవనోపాధికి సంబంధించి ఎలాంటి ఉపాధి అవకాశాలు కానీ లేవు. కొంతమంది దళారుల వలన మత్స్యశాఖ ఆగమైపోయి రోడ్డుమీద పడే పరిస్థితులు వచ్చాయి. గ్రామంలో రెండు పెద్ద చెరువులు ఉన్నాయని, చెరువులలో ప్రభుత్వం వారు చేపలు పోసిన మరియు సొసైటీ వారు చేపలు పోసిన ఉపాధి అవకాశాలు లేకుండా దళారుల కారణంగా మత్స్యకారుల జీవనం అగమ్య గోచారంగా తయారైనది. ఇదేమని అడిగితే భౌతిక దాడులు కూడా వెనకాడకుండా భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వారు, మత్స్యశాఖ అధికారులు ఎన్నికలు నిర్వహించి, తక్షణ చర్యలు తీసుకొని మాకు జీవనోపాధి కల్పించాలని మత్స్యకారులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో బుడిగం నాగేశ్వరరావు ముదిరాజ్ సంఘం అధ్యక్షులు, నాగటి చిన రాములు, గణపారపు నాగేశ్వరరావు, ఏట వెంకటప్పయ్య, బుడిగం ఉపేందర్, పిట్టల సతీష్, బుడిగం శ్రీను ఉపసర్పంచ్, మెరిగ ఎల్లయ్య, బుడిగం రాంబాబు, ఏరా నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడిని ఖండించాలని కోరుతూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నేడు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు భారీ నిరసన ఆందోళన

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 7

మహబూబాబాద్ పట్టణ పరిధిలో ప్రపంచ శాంతి కోసం కృషి చేద్దాం నిరసన ఆందోళనలో వాపక్ష పార్టీల నేతలు బి అజయ్ సారధి రెడ్డి ,హెచ్ లింగ్య నాయక్ ,సమ్మెట రాజమౌళి గుజ్జు దేవేందర్, జగ్గన్న నేడు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సిపిఐ సిపిఎం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీల ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడిని ఖండిస్తూ భారీ నిరసన ఆందోళన నిర్వహించడం జరిగింది...ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బి అజయ్ సారధి రెడ్డి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి హెచ్ లింగ్యనాయక్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శిజగ్గన్న, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నేత గుజ్జు దేవేందర్ లు మాట్లాడుతూ పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడిని వెంటనే ఆపాలన్నారు నేటికీ సంవత్సరం నుండి భీకర దాడులు ఆలస్తీనా పై ఇజ్రాయిల్ చేస్తుందన్నారు ఈ దాడుల వల్ల లక్షలాదిమంది చిన్నారులు మహిళలు విద్యార్థులు మరణిస్తున్నారన్నారు, అమెరికా కను సన్నల్లో ప్రపంచంలో ఈ యుద్ధాలు నడుస్తున్నాయన్నారు, ఒక దేశం పై ఒక దేశం దాడులు చేసుకునే సంప్రదాయాలు పోవాలన్నారు, ప్రపంచ శాంతి కోసం అన్దేశాలు పాటుపడాలన్నారు, ఐక్యరాజ్యసమితి యుద్ధాలు నివారణకు తగిన బాధ్యతతో పనిచేయాలన్నారు, సామ్రాజ్య దేశాల పుత్రాల వల్ల లక్షలాదిమంది ప్రజలు బలైపోతున్నారన్నారు, ఈ దేశాల యుద్ధాల వల్ల రానున్న కాలంలో ప్రపంచంలో ఈ సంస్కృతి అన్ని దేశాలకు వెళ్లి వినాశానికి కారణం అవుతుందన్నారు,




భారతదేశంలో కూడా కొన్ని రాష్ట్రాల్లో ప్రమాదాలు జరుగుతున్నాయని ఇలాంటి సమస్యలు రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేకుంటే వేరే దేశాల పరిస్థితిలో మన దేశానికి వచ్చే ప్రమాదం ఉందని భారతదేశం గొప్ప లౌకిక దేశమని దీనిని ప్రతి ఒక్కరు కాపాడుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్ సామ పాపయ్య బిళ్ళ కుంటి సూర్యం శివారపు శ్రీధర్ బానోతు వెంకన్న చింతకుంట్ల వెంకన్న పర్వత కోటేష్ ఎండి జబ్బార్ , కే దాసు రమేష్ మా లోతు రవీందర్ ఎండి మహమూద్, కల్పన నాగరాజు సూర్నిపాక అశ్విని మునిత రాగం మల్లయ్య తండా శ్రీనాథ్, గాదం శ్యాంప్రసాద్ యాదవ్ నక్క నాగార్జున తోట రమేష్ మునికుంట్ల రాజు వరికుప్పల వెంకన్న ఎలేంద్ర శ్రీజ అశ్విని బిక్షం తదితరులు పాల్గొన్నారు

# మహబూబాబాద్ 17,18 వ వార్డు శిఖార్ ఖాన గడ్డ శాఖ మహా సభ ఘనంగా నిర్వహించారు

## ముఖ్య అతిధిగా సిపిఎం పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం నాయక్ పాల్గొన్నారు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 7 మహబూబాబాద్ టౌన్ కమిటీ సభ్యులు కుమ్మరికుంట్ల నాగన్న పాల్గొన్నారు శిఖార్ ఖాన గడ్డ శాఖ మహా సభ ఘనంగా నిర్వహించారు తోలుత పార్టీ జెండాను సీనియర్ నాయకులు చిగురుపాటీ రమేష్ మతోన్మాదాన్ని వ్యతిరేకించడమే సీతారాం ఏచూరికి మనమిచ్చే ఘనమైన నివాళి సిపిఎం పట్టణ కార్యదర్శి సీతారాం నాయక్ అన్నారు... షికార్కానగడ్డ శాఖ మహాసభ సమావేశం తోట యాకన్నా అధ్యక్షతన నిర్వహించారు ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి మాట్లాడుతూ బిజెపికి రాముని పై భక్తి కన్న రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడమే తెలుసని విమర్శించారు అదేవిధంగా గవర్నర్లను స్వతంత్రంగా వ్యవహరించకుండా బిజెపి దుర్వినియోగం చేస్తుందని మండిపడ్డారు బిజెపి పార్టీ చేస్తున్న తప్పులను ప్రశ్నించకుండా మెజానిటీ మీడియా మౌనంగా ఉండిపోయిందని అన్నారు బిజెపి సోషల్ మీడియా ద్వారా తప్పుడు సమాచారాలను వ్యాప్తి చేస్తున్నారని అన్నారు. అలాంటి తప్పుడు ప్రచారాలను సిపిఎం పార్టీ కార్యకర్తలు తిప్పికొడుతూ




బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని అన్నారు. అధికార బిజెపికి భయపడకుండా ప్రతి సందర్భంలో అంశంలో సిపిఎం నికరంగా నిలబడి సమాధానానిస్తున్నట్లు చెప్పారు. బిజెపి ప్రభుత్వ పాలనలో దేశం మరో 50 ఏళ్ల పాటు వెనుకకు వెళ్ళిందని మోడీ ప్రభుత్వంలో అవలంబిస్తున్న ప్రైవేటుకరణ విధానాలకు కారణంగా ప్రభుత్వ రంగ సంస్థలు బిఎస్ఎన్ఎల్ పోస్టల్ రైల్వే విమానం ప్రైవేటీకరణ జరిగి అనేకమంది ఉపాధి కోల్పోయారు



# రాంలీల ఉత్సవ కరపత్రం ఆవిష్కరణ

చొప్పదండి(జనసముద్రం న్యూస్):విజయదశమిని పురస్క రించుకొని చొప్పదండి హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా నిర్వహించేందుకై సన్నాహక సమావేశం నిర్వహించి అనంతరం ఎస్సై అనూష కరపత్రం ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు పడకంటి కృష్ణ మాట్లాడుతూ విజయదశమి సందర్భంగా నిర్వహించే రాంలీల ఉత్సవాన్ని ఈ నెల 12వ తేదీ శనివారం రోజున నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. హిందూ సంస్కృతి మరియు సాంప్రదాయాలను పెంపొందించేలా ఈ కార్యక్రమానికి ప్రత్యేక శోభనను తీసుకొచ్చే విధంగా పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున హిందూ బంధువులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయగలరని వారు కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవస్థా ప్రముఖ్ చేపూరి సత్యనారాయణ, హిందూ ఉత్సవ సమితి కన్వీనర్ ఎన్నం మునిందర్, కోకన్వీనర్ మోలుమురి రమేష్, నాయకులు దండె లింగన్న, సిరిపురం శ్రీనివాస్, దూస రాము, తోట కోటేష్, దండే మహేష్, గుండేటి శివ శంకర్, చల్ల అనూష్, చెట్టిపెల్లి కిషన్, కొంద గంగయ్య, ఇప్పన పెల్లి రాజేశం, మోలుమురి రాజేశం, జిట్ట కుమార్, తాడూరి శివకృష్ణ, గుర్రం సమర్, సాయిగణేష్, కొత్తపెల్లి శ్రీనివాస్, అడెపు సురేష్, చెన్న కృష్ణహరి, మోలుమురి అశోక్, అనుమండ్ల శ్రీనివాస్, పాకాల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆది వాసీలలో (నాయకపాడ్) ఆణిముత్యం ఆదివాసీల బిడ్డకు ఎంబిబిఎస్ సీట్



జన సముద్రం న్యూస్ జైపూర్ :మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన ఆదివాసీల బిడ్డలు కూన లక్ష్మీ రాజాం- కూన స్వప్న గార్ల కూతురు సాయి వర్ష హైదరాబాద్ మేడి సిటి కాలేజీలో ఎంబిబిఎస్ ఏ కేటగిరిలో ఫ్రీ గా సీట్ పొందారు దేశ స్థాయిలో 276027 ర్యాంకు రాష్ట్రస్థాయిలో 518 సాధించింది అందుకుగాను పాఠశాల ఉపాధ్యా యులు బంధువులు తోటి స్నేహితులు ఆనందాన్ని వ్యక్తం చేశారు

# అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్న పోలీసులు

## - నలుగురిపై కేసు నమోదు

చొప్పదండి(జనసముద్రం న్యూస్):

సోమవారం ఉదయం చొప్పదండికి చెందిన ఎలిగేటి నాగరాజు, పబ్బ శ్రీనివాస్ మరియు బొల్లం జగదీష్ అను వ్యక్తులు పీడీఎస్ బియ్యాన్ని లబ్దిదారులనుండి తక్కువ ధరలకు కొనుగోలు చేసి అక్రమంగా ఎక్కువ ధరకు విక్రయించుటకు నిల్వ ఉంచారని, ఇట్టి బియ్యాన్ని మంచిర్యాలకు తరలించడానికి బొలెరో పికప్ వాహనంలో లోడ్ చేసారని, ఇట్టి విషయాన్ని టాస్క్ ఫోర్స్ కరీంనగర్ పోలీసులు గుర్తించి వారి దగ్గర నుంచి సుమారుగా 40 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని వాహనంతో సహా పట్టుకున్నారు. మరియు పబ్బ శ్రీనివాస్ ఇంటి లోపల మరొక బియ్యపు నిల్వ ఉన్నదన్న సమాచారంతో ఇంట్లో తనిఖీలు నిర్వహించి అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 10 క్వింటాళ్ల బియ్యంతో పాటు ముందుగా పట్టుకున్న 40 క్వింటాల్ల వాహనాన్ని అదుపులోకి తీసుకుని స్థానిక చొప్పదండిపోలీస్ స్టేషన్ కు తరలించారు. అక్రమంగా పీడీఎస్ బియ్యాన్ని తరలిస్తున్న బొల్లంజగదీష్ పబ్బా శ్రీనివాస్ ఎలిగేటి నాగరాజు తోపాటు మరియు వాహన డ్రైవర్ దాసరి నవీన్ పైన కేసు నమోదు చేయడం జరిగింది

# బాలానగర్ నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన నర్సింహా రాజు



కూకట్ పల్లి ప్రతినిధి జన సముద్రం అక్టోబర్ 07 బాలానగర్ పోలీస్ స్టేషన్ నూతన సీఐగా టి. నరసింహ రాజు సోమవారం బాధ్యతలు చెప్పటారు. గతంలో పెట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ లో డిటేక్టివ్ ఇన్స్పెక్టర్ గా పని చేసి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇక్కడ సీఐగా ఉన్న నవీన్ కుమార్ రాజేందర్ నగర్ పోలీస్ స్టేషన్ కు బదిలీ అయిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సీఐ నరసింహ రాజు మాట్లాడుతూ స్థానికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. బాలానగర్ పోలీస్ స్టేషన్ పరదిలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగితే ఉపేక్షించేది లేదన్నారు. అదేవిధంగా అవాంఛనీయ సంఘటనలు గాని అసాంఘిక కార్యకలాపాలు ఎక్కడైనా జరిగితే మా దృష్టికి తీసుకొని రావాలని వారు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం దిశగా ముందుకు వెళ్తామన్నారు. బాలానగర్ పరదిలో పరిధిలోని ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.




# ఎస్ సి వర్గీకరణ మీద అసెంబ్లీ లో సిఎం మాట ను గెలిపియ్యండి - మట్టే ప్రసన్న కుమార్

కూకట్ పల్లి ప్రతినిధి జన సముద్రం అక్టోబర్ 07

అసెంబ్లీ లో సిఎం రేవంత్ రెడ్డి మాట నెగ్గాలని కాంగ్రెస్ పార్టీ మాదిగలుగా తెలంగాణ మాదిగ దండోరా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ అధికార ప్రతినిధి, ఎం ఆర్ పి ఎస్ ఫౌండర్ జెనరల్ సెక్రటరీ దేవని సతీష్ మాదిగ నాయకత్వం లో అసెంబ్లీ ముందు సాష్టాంగ నమస్కారం దండోరా కార్యక్రమం నిర్వహించడం జరిగింది అసెంబ్లీ లోనే ఎస్ సి వర్గీకరణ కు అనుకూలంగా అన్ని రాజకీయ పార్టీలు తీర్మాణాలు చేశారు. ఇదే అసెంబ్లీ లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 1999లో ఎస్ సి రిజర్వేషన్ ఏ బి సి డి గ్రూపులుగా వర్గీకరణ చట్టం చేశారు. ఇదే అసెంబ్లీ లో చేసిన వర్గీకరణ చట్టాన్ని 2004 లో సుప్రీం కోర్టు కొట్టివేసింది.. ఆ సమయం లో ముఖ్యమంత్రి గా ఉన్న వై ఎస్ రాజశేఖర్ రెడ్డి అసెంబ్లీ లో తీర్మానం చేశారు. ఆ తీర్మానం కాపీని కేంద్రం లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఉషామెహర కమిషన్ వేసింది. ఇదే అసెంబ్లీ లో ముఖ్యమంత్రులు చేసిన తీర్మాణాలు గెలిచాయి. సుప్రీం కోర్టు కూడా వర్గీకరణ కు అనుకూలంగా తీర్పును ఇచ్చి మన అసెంబ్లీ తీర్మాణాన్ని గెలిపించింది సుప్రీం కోర్టు తీర్పు వస్తున్నప్పుడు ఆగష్టు 1 న మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అసెంబ్లీ లో వర్గీకరణ కు అనుకూలంగా మాట్లాడి ఉద్యోగాలలో వర్గీకరణ అమలు చేస్తానని చెప్పాడు.అయితే సిఎం మాటను అధికారులు నిలబెట్టకుండా ఎస్ సి వర్గీకరణ చేయకుండానే ఉద్యోగాలు భర్తి చేస్తున్నారు. వర్గీకరణ కు న్యాయ పరమైన చిక్కులు అంటున్నారు. సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత కూడా, కొందరు సుప్రీం కోర్టు లో తీర్పు పై రివ్యూ పిటిషన్ వేశారు. సుప్రీం కోర్టు వర్గీకరణ సమర్థిస్తూ రివ్యూ పిటిషన్ ను కొట్టివేసింది, సుప్రీం కోర్టు కు తెలియని న్యాయ పరమైన చిక్కులు రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు తెలుసా? న్యాయ పరమైన చిక్కుల పేరుతొ ఉద్యోగాలలో %హ౩% లలో ఒక్క కులానికి అక్రమంగా ఉద్యోగాలు దోచి పెడుతూ మిగతా %హ౩% కులాలకు అన్యాయం చేస్తున్నారు. అసెంబ్లీ లో సిఎం మాటకు విలువ లేకుండా చేస్తున్నారు.ఎస్ సి కులాల అందరికి ఉద్యోగాలు రావాలంటే అక్టోబర్ 9 న జరుగు టీచర్ ఉద్యోగాల భర్తి లో ఎస్ సి ల 15% ఉద్యోగాలకు నియామక పత్రాలు ఇవ్వకుండా, వర్గీకరణ తర్వాత నియామక పత్రాలు ఇవ్వండని అధికారులను కోరుచున్నాము. ఈ కార్యక్రమం లో తెలంగాణ మాదిగ దండోరా నాయకులు శ్యాం సుందర్ మాదిగ, బొల్లె సైదులు మాదిగ, మోజెస్ మాదిగ, మెంటేపల్లి రాములు, దార యాదగిరి, విష్ణుమాదిగ, మట్టే ప్రసన్న కుమార్, శివ, రాజు, సైదులు, ప్రకాష్, చెన్నయ్య అధికంగా మాదిగ మహిళలు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.



## దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొన్నారు.

కూకట్ పల్లి ప్రతినిధి జన సముద్రం అక్టోబర్ 07 మూసాపేట్ – ప్రగతి నగర్ దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు కోడిచెర్ల వినోద్ కుమార్, నాని మరియు కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు కూకట్ పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ అమ్మవారి ప్రత్యేక పూజలలో మరియు అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ పూజా కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్ , అడబాల షణ్ముఖ ,మండలి అనిల్ ,పులగం సుబ్బు. మరియు బిజెపి నాయకులు గున్నాల వినోద్, జి . వినోద్, సూరిబాబు, శ్రీను , సీతారాం తదితరులు పాల్గొన్నారు.



## శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా

కూకట్ పల్లి ప్రతినిధి జన సముద్రం అక్టోబర్ 07 మూసాపేట్ ప్రగతి నగర్ కమ్యూనిటీ హాలు నందు ఏర్పాటు చేసిన దుర్గా మాత అమ్మవారిని దర్శించుకున్న మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ , డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ ....



## నూతనంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్గా ఎన్నికైన ఆసిఫ్ ఖాన్.

కొడంగల్ మండల్ అక్టోబర్ 7 జనసముద్రం న్యూస్ మాజీ ఉప సర్పంచ్ ఎస్ ఏం గౌసన్, అబ్దుల్ హసేన్, ఆధ్వర్యంలో నూతనంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్గా ఎన్నికైన ఆసిఫ్ ఖాన్ కు ఘనంగా సన్మానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా నేడు కొడంగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమించబడిన ఆసిఫ్ ఖాన్ ను శాలువాతో పూలమాలలతో సన్మానించి కొడంగల్ మండల కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆసిఫ్ ఖాన్ మాట్లాడుతూ... తనపై నమ్మకం తో కొడంగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్గా నియమించినందుకు, సీఎం రేవంత్ రెడ్డి గారికి కొడంగల్ ఇంచార్జ్ తిరుపతి రెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపారు. రైతుల అభివృద్ధి కోసంకృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అయూబ్ ఖాన్, ఖాసీం అల్లి,రఫీక్, ఇసాక్ పాషా, బాబా భాయ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆంధ్రప్రదేశ్ సిడిఎఫ్ చైర్మన్ గా బాధ్యతలు తీసుకున్న జి దీపక్ రెడ్డి కి నికలిసి శుభాకాంక్షలు తెలియజేసిన తెలుగు యువత అధ్యక్షుడు

లక్కిరెడ్డిపల్లె రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 7

లక్కిరెడ్డిపల్లి మండలం కోనంపేట గ్రామం బి ఎర్రగుడికి చెందిన రాజంపేట పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షుడు తోపురెడ్డి నవీన్ రెడ్డి విజయవాడలో ఆంధ్రప్రదేశ్ పిడిఎఫ్ చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన జి దీపక్ రెడ్డి ని ఆయన ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమిచ్చి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది



## గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న కొమెర

జనసముద్రంన్యూస్, అక్టోబర్ 7, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, రెంటచింతల.



మండల కేంద్రమైన రెంటచింతల లోని టీడీపీ నాయకునికి చెందిన గృహ ప్రవేశ కార్యక్రమానికి మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొమెర దుర్గారావు సోమవారం హాజర య్యారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో దుర్గా రావు తోపాటు పలువురు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రూ. 2 కోట్ల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయే ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులను మరియు రూ.1 కోటి రూపాయల అంచనావ్యయం తో చేపట్టబోయే చిల్డ్రన్ పార్క్ నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

కూకట్ పల్లి ప్రతినిధి జన సముద్రం అక్టోబర్ 07124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పి జె ఆర్ నగర్ లో రూ. 2 కోట్ల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయే ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులను మరియు రూ.1 కోటి రూపాయల అంచనావ్యయం తో చేపట్టబోయే చిల్డ్రన్ పార్క్ నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జి.ఎచ్.ఎం.సి అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పీజేఆర్ నగర్ కాలనీలో జరుగుతున్న చిల్డ్రన్ పార్క్ సుందరికారణ పనులలో భాగంగా నిర్మిస్తున్న ప్రహరిగోడ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. అనంతరం ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులు కూడా మొదలుపెడతారని అన్నారు. పీజేఆర్ నగర్ కాలనీ వాసుల చిరకాల కోరిక త్వరలోనే నెరవేరుతుంది అని, అందరికి ఆమోదయోగ్యమైన ఫంక్షన్ హాల్ ను అన్ని హంగుల తో సకల సౌకర్యాల తో నిర్మిస్తామని కార్పొరేటర్ తెలియచేసారు. ఫంక్షన్ హాల్ పేద మధ్య తరగతి ప్రజలకు ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని తెలియచేసారు. ఫంక్షన్ హాల్ లో వివాహాది శుభకార్యాలు, సమావేశాలు, సభలు, చిన్న చిన్న ఫంక్షన్ లు జన్మదిన వేడుకలు నిర్వహించుకునేందుకు వీలుగా ఫంక్షన్ హాల్ ఉపయోగపడుతుంది అని అన్నారు. ఫంక్షన్ హాల్ మరియు చిల్డ్రన్ పార్క్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, నాణ్యత ప్రమాణాలతో చేపట్టి ప్రజలకు త్వరలోనే అందుబాటులో కి తీసుకురావాలని సంబంధిత



అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జి.ఎచ్.ఎం.సి అధికారులు ఏ.ఇ రాజీవ్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్. కాంగ్రెస్ పార్టీ నాయకులు అనిల్ రెడ్డి, సిహెచ్. భాస్కర్, యాదగిరి, ముజీబ్, పోశెట్టిగౌడ్, మహేష్, బాబు నాయక్, రాజేందర్, అహ్మద్, అస్లామ్, కృష్ణయాదవ్, సురేష్ పవర్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.3 కోట్ల రూపాయల అంచనా వ్యయం తో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ .కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్ , పాల్గొన్నారు

కూకట్ పల్లి ప్రతినిధి జన సముద్రం అక్టోబర్ 07 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని రాంకీ పెరల్ కాలనీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో రూ.3 కోట్ల రూపాయల అంచనా వ్యయం తో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్ , ఉప్పలపాటి శ్రీకాంత్ మరియు కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ . ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం మరియు కాలనీ ల అభివృద్దే ధ్యేయంగా ముందుకు వెళుతాన్నం అని, ప్రజల సౌకర్యార్థం రాంకీ పెరల్ కాలనీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో 3 కోట్ల రూపాయల అంచనావ్యయం తో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగినది అని, కాలనీల వాసులకు ఉపశమనం లభించింది అని, మౌళిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తానని పి ఏ సి చైర్మన్ గాంధీ అన్నారు. సంక్షేమం మరియు అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి మార్గదర్శకం లో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన ,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. అదేవిధంగా ఆల్విన్ కాలనీ డివిజన్ అభివృద్ధికి బాటలు వేస్తూ సీసీ రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాల సంతోషకరం అని అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని ,సీసీ రోడ్లు వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని , ప్రజలకు ట్రాఫిక్ రహిత ,సుఖవంతమైన ,మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని,అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పి ఏ సి చైర్మన్ గాంధీ అధికారులను ఆదేశించడం జరిగినది , ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం



కలిపిస్తామని ,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని పి ఏ సి చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది. నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ,అన్నివేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని ,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, ఆల్విన్ కాలనీ డివిజన్ మరియు శేరిలింగంపల్లినియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని పి ఏ సి చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఎండి. ఇబ్రహీం, రాంకీ పెరల్ అసోసియేషన్ సభ్యులు ప్రెసిడెంట్ ఉమామహేశ్వరరావు, భాస్కర్ రెడ్డి, రాజేంద్రప్రసాద్, శ్రీనివాస్, రాజేష్, కోటేశ్వరరావు మరియు నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు

## కష్టాల్లో ఉన్నవారికి నీడనవుతా ఆపదలో ఉన్నవారికి తోడునవుతా ఎల్లవేళలా మీతో ఉంటా సదా మీ సేవలో అంటూ సాగిపోతున్న ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు

### మేము సైతం శేఖర్ రావు తో అంటూ వాకర్స్ నినాదం



ఖానాపూర్ నియోజకవర్గం జర సముద్రం న్యూస్ అక్టోబర్ 7 స్థానిక అంబేద్కర్ స్టేడియం లో సోమవారం రోజున ఉదయం ఉమ్మడి నిజామాబాద్, మెదక్, కరీంనగర్ , ఆదిలాబాద్ జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు వాకర్స్ తో మాట్లాడుతూ ముందుగా అందరికీ దేవీ నవరాత్రుల దసరా మరియు బతుకమ్మ పండుగలా శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతీ ఒక్కరి తోటి మాట్లాడుతూ వారి యొక్క సాధక బాధకాలను గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు. వారి యొక్క సమస్యలు విన్న తర్వాత శేఖర్ రావు మాట్లాడుతూ ఈ స్టేడియం లో అనేక రకాలైనటువంటి సదుపాయాలు, సౌకర్యాలు అవసరం ఉన్నాయని గుర్తించారు. ముఖ్యంగా స్టేడియం లోపల అవసరమైనటువంటి ఇండోర్ బి అవుట్ డోర్ ప్లే గేమ్ మెటీరియల్స్ జిమ్ మెటీరియల్స్ ఇండోర్బిఔట్ డోర్ గేమ్స్ కి సంబంధించినటువంటి సౌకర్యాలను, నెట్స్ తదితర క్రీడా సామాగ్రిని అందించే విషయంలోపూర్తి సహాయ సహకారాలను అందిస్తానని హామీ ఇచ్చారు.క్రీడాకారులకు ప్రోత్సాహకరమైనటువంటి పరిస్థితులను ఏర్పరిచే విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించి మెరుగైనటువంటి సదుపాయాలు మన కరీంనగర్ జిల్లాలో ఉన్నటువంటి అంబేద్కర్ స్టేడియంకి అందిస్తానని వాకర్స్ అందరికీ కూడా హామీ ఇచ్చారు. వాకర్స్ లో అనేకమంది రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు కూడా ఉన్నారు. వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ని అందించే విషయంలో కూడా పూర్తి సహాయ



సహకారాన్ని అందిస్తానని తెలియజేశారు. అంతేకాకుండా బడుగు బలహీన వర్గాలకి చెందినటువంటి విద్యార్థుల యొక్క స్కాలర్షిప్ అనేక కోట్ల రూపాయలు ప్రభుత్వము పెండింగ్లో పెట్టింది. వాటిని వెంటనే రాష్ట్ర ప్రభుత్వము తో చర్చించి విడుదల చేసే విధంగా చర్యలు తీసుకుంటానని చెప్పి హామీ ఇచ్చారు. అంతేకాకుండా బడుగు బలహీన వర్గాలకు చెందినటువంటి విద్యార్థులు ఎంతోమంది ఉన్నత విద్యకై విదేశాలకు వెళ్లాలని ఆశ పడుతున్నారు.వారికి ఇప్పుడు ప్రభుత్వం అందిస్తున్నటువంటి 20 లక్షల రూపాయల ఆర్థిక సహాయం ఏమాత్రం సరిపోవడం లేదు దాన్ని 30 లక్షలకు పెంచే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు అదేవిధంగా ప్రతీ ఒక్కరిని కూడా ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమంలో చురుకుగా పాల్గొనమని అభ్యర్థించారు. మీరే కాకుండా, మీ యొక్క కుటుంబ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు అందరూ కూడా నవంబర్ 6వ తేదీ లోపు ఓటర్ నమోదు కార్యక్రమాన్ని అధిక సంఖ్యలో చేపట్టాలని కోరారు. విద్యావంతులు కదిలి వచ్చినప్పుడే ప్రజాస్వామ్యం బ్రతుకుతుందని, ఓటుకు సరైన విలువ విద్యావంతుల చేతుల్లో అనగా పట్టభద్రుల చేతుల్లోనే ఉంటుందని కొని ఆడారు. కాబట్టి ప్రతీ ఒక్కరు కూడా ఓటర్ నమోదు కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని, ఎన్రోల్మెంట్ చేసుకొని, మీ పూర్తి సహాయ సహకారాలు నాకు అందించి, మొదటి (1) ప్రాధాన్యత ఓటు ని నాకు గనక వేసి నన్ను సభకు పంపించి నట్టయితే, ప్రతీ ఒక్కరి యొక్క సమస్యని సానుకూలంగా చర్చించి కేంద్ర ప్రభుత్వ రాష్ట్ర ప్రభుత్వాల యొక్క సహాయ సహకారాలతో పై సమస్యలన్నీ పరిష్కరిస్తానని తెలిపారు. దీనికి వాకర్స అందరూ కూడా ఎంతగానో తమ హర్షం వ్యక్తం చేసి, మేము సైతం శేఖర్ రావు తో అంటూ నినాదాలు చేశారు.

## అక్టోబర్ 1నుంచి 7 తేది వరకు ఏపీ రాష్ట్ర జీవవైవిధ్య బోర్డు ఏ . ఎన్ . యు ఆధ్వర్యంలో బయోడివర్సిటీ పై అవగాహన సదస్సు

### ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏబిసి సీఈఓ డా" కాకాని తరుణ్

07-10-2024: జనసముద్రం న్యూస్ విజయవాడ ప్రతినిధి ఎన్టీఆర్ జిల్లా విజయవాడజి 07.10.024 : “వన్యప్రాణుల వారం “ సందర్భం గా ,అక్టోబర్ 1-7 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవవైవిధ్య బోర్డు ఆధ్వర్యంలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ లో బయోడీవర్సిటీ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిధి గా డాక్టర్ తరుణ్ కాకాని, సీ.ఈ.ఓ, ఏ బి సి- అమరావతి బోటింగ్ క్లబ్ హాజరయ్యారు. ఈ ముగింపు వర్క్షాప్ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్-ఇండియా వారి అధ్యక్షతన జరిగింది. ఏపీ ఎస్ బి బి అధికారి గలీబ్ మరియు డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ హైదరాబాద్ డైరెక్టర్ ఫరీదా తంపాల్ మరియు శ్రీనివాస్ పసుపులేటి పాల్గొన్నారు. నేటి సంవత్సరం థీమ్ “ప్రజలు మరియు గ్రహం, వన్యప్రాణులు మరియు పర్యావరణ పరిరక్షణను అనుసంధానం చేయడం”. ఈ సందర్భం గా సామాజిక స్పృహ కలిగినటువంటి కార్పొరేట్ లీడర్ డాక్టర్ తరుణ్ కాకాని అని , గతం లో అరుదైన జాతుల కోవకి చెందిన సోడర్ బ్యాక్ అటర్స్, రెడ్ ఎరెడ్ స్లైడర్ టర్టిల్ వంటి వన్య ప్రాణుల ను జిల్లా ఫారెస్ట్ అధికారులకి అప్పచెప్పటం అలాగే భవానీ ఐలాండ్ లో ఉన్న బయోడీవర్సిటీ మాపింగ్ చెయ్యటంవంటి కార్యక్రమాలు చేస్తున్నారని ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బయోడీవర్సిటీ బోర్డు ఆఫీసర్ గాలీబ్ తెలిపారు. అనంతరం కాకాని మాట్లుడుతూ: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని, ముఖ్యంగా నేటి యువత ఒక్కక్కరు 10 మొక్కలను నాటి వాటి సంరక్షణ చూసుకోవాలని అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ లో పెలికాన్ పక్షులు ఈటేటా పులికాట్ సరస్సు , కొల్లేరు సరస్సు కి వస్తుంటాయని , కానీ వాతావరణ మార్పుల వల్ల అవి రావటం తగ్గాయని, అర్ధంతర వర్షాలు, అకాల తుఫానులు ఎక్కువయ్యని , వీటన్నిటికీ కారణం మనిషి




దురాశ అని, మితం గా అవసరాలను పరిమితం చేసుకుని “సస్టైనబుల్ లివింగ్” అలవర్చుకోవాలి. ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలి అని చెప్పారు. ఇండియన్ వైల్డ్లైఫ్ ప్రొటెక్షన్ ఆక్ట్ 1972, ఇండియన్ ఫారెస్ట్ ప్రొటెక్షన్ అండ్ కన్సర్వేషన్ ఆక్ట్ , బయోడీవర్స్ట్ ఆక్ట్ 2002 వంటి అంశాల మీద మాట్లాడి విద్యార్థుల్లో స్ఫూర్తి ని రగిల్చారు. అనంతరం డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ డైరెక్టర్ ఫరీదా మాట్లాడుతూ ఏపీఎస్బీబీ వారికి, నాగార్జున యూనివర్సిటీ కి , గతదశాబ్ద కాలం గా ఆంధ్ర ప్రదేశ్ లో డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ కార్యకలాపాలకి అండదండలు అందిస్తున్న కాకాని తరుణ్ కి కృతజ్ఞతలు తెలిపి చిరు సత్కారం చేశారు

## మద్యం షాపుల టెండర్ల కు వచ్చిన 10 ధరఖాస్తులు : ఎక్సైంజ్ సీఐ వెంకట రమణ



జనసముద్రంన్యూస్, అక్టోబర్ 7, పల్నాడు జిల్లా, మాచర్ల. ఏపీ రాష్ట్రంలో ఈ నెల 9వరకు జరుగనున్న మద్యం దుకాణాల టెండర్లకు 7.10.2024 సోమవారం నాటికి మాచర్ల ఎక్సైంజ్ పోలీసుస్టేషన్ కు 10 దరఖాస్తులు దాఖలైనట్లు ఎక్సైంజ్ సీఐ వెంకట రమణ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాచర్ల టౌన్, మాచర్ల రూరల్ పరిధిలోని 5 షాపులకు గాను 6 దరఖాస్తులు, దుర్గి మండలంలోని 2 షాపులకు 8 దరఖాస్తులు, వెల్దుర్తి మండలంలోని 3 షాపులకు గాను 8 అర్జీలు దాఖలైనట్లు ఆమె తెలిపారు. దరఖాస్తులకు 3 రోజులు సమయం ఉన్నట్లు సీఐ వెంకట రమణ తెలిపారు

## లక్కిరెడ్డిపల్లె 4 వ వార్డ్ లో పైపు పగిలి 2 రోజుల నుండి వృధా అవుతున్న నీరు పట్టించుకోని అధికారులు



లక్కిరెడ్డిపల్లె రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ అక్టోబర్ 7

మండల కేంద్రమైన లక్కిరెడ్డిపల్లి 4వ వార్డు మజీద్ వెనుక ఉండే కాలని లో మోటార్ పైపులు పగిలి పోయి నీరు వృధాగా పోతుంది . ఆ నీరు గుంతల్లో చేరి, పరిసరాలు అంత అపరిశుభ్రంగా మారాయి దారి బురదమయం అయింది ద్విచక్ర వాహనదారులు ఆ దారింటి వెళ్లాలంటే చాలా ఇబ్బందిగా ఉందని తెలియజేస్తున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి నీటి వృధాను అరికట్టాలని ఆ ప్రాంత కాలనీవాసులు కోరుకుంటున్నారు

## 5వ రోజు 'ధనలక్ష్మీ దేవి' అలంకారంలో కన్పించిన దుర్గాదేవి




జనసముద్రంన్యూస్, అక్టోబర్ 7, పల్నాడు జిల్లా,
మాచర్ల నియోజకవర్గం, కారంపూడి.

పట్టణంలోని జగత్ జనని కారంపూడి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు ఐదవ రోజైనా సోమవారం "ధనలక్ష్మి దేవి" అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చింది. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారి ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా కారంపూడి మండల ప్రజలు, భక్తులు, మహిళా భక్తులు అందరూ పాల్గొని అమ్మ ఆశీస్సులు పొంది తీర్థ ప్రసాదాలు స్వీకరించవలసినదిగా అధ్యక్షులు చీతిరాల వెంకట కోటేశ్వరరావు మరియు దేవస్థాన పాలకవర్గ కమిటీ తెలియజేశారు.



జన సముద్రం న్యూస్,07అక్టోబర్,అనంతపురం.
ఇటీవల విజయవాడలో జరిగిన షార్ట్ ఫిలిం పోటీలలో అనంతపురం నుండి ఫైట్ ఫర్ రైట్స్ ఆధ్వర్యంలో ప్రముఖ

## బడి పిలుస్తోంది

దర్శకుడు తరిమెల రాజు దర్శకత్వంలో రూపొందించిన బాల్య వివాహాలపై రూపొందించిన చక్కటి సందేశాత్మక లఘు చిత్రం "బడి పిలుస్తోంది"చిత్రం ఎనిమిది అవార్డులు కైవసం చేసుకోవడం పట్ల తెలుగు వెలుగు సాహిత్య సామాజిక సేవా సంస్థ అధ్యక్షులు టివి రెడ్డి,ప్రధాన కార్యదర్శికె.అల్తాఫ్ హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. ఈ చిత్రాన్ని ఈ నెల 8వ తేదీ మంగళవారం ఉదయం 8:30 గంటలకు స్థానిక ఎన్ మాక్స్ థియేటర్ నందు ఉచితంగా ప్రదర్శిస్తున్నారు .ఈ చక్కటి అవకాశాన్ని విద్యార్థులు, విద్యార్థి తల్లిదండ్రులు తప్పనిసరిగా చూడాలని ఇలాంటి సందేశాత్మక చిత్రాలను మరిన్ని ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.

## శ్రీఅన్నపూర్ణాదేవిరూపంలో దర్శనమిస్తున్న అమ్మవారు.



జనసముద్రం న్యూస్
గుడివాడ ప్రతినిధి. అక్టోబర్.07.
గుడివాడ లీలామహల్ రోడ్డులోని శ్రీ విజయ దుర్గ అమ్మవారి దేవస్థానంలో...... శ్రీ అన్నపూర్ణాదేవి రూపంలో భక్తులకు దర్శనమిస్తున్న అమ్మవారు

## శ్రీరాజరాజేశ్వరి రూపంలో దర్శనమిస్తున్న అమ్మవారు



జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి అక్టోబర్.07.
గుడివాడ శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో.... శ్రీ రాజరాజేశ్వరి రూపంలో భక్తులకు దర్శనమిస్తున్న అమ్మవారు...

## 5వ రోజు మహాచండీ దేవి గా దర్శనమిచ్చిన దుర్గాదేవి అమ్మవారు



జనసముద్రంన్యూస్ అక్టోబర్ 7,
పల్నాడుజిల్లా, మాచర్ల నియోజకవర్గం,
వెల్దుర్తి మండలం.

మండలంలోని యర్రబాలెం గ్రామంలో గల హరిహర బాలనాగేంద్రస్వామి దేవస్థానం సన్నిధిలోని కనకదుర్గమ్మ దేవాలయం లో అమ్మవారు దేవీ నవరాత్రుల సందర్భంగా 5వ రోజు మహాచండీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చింది. ఈసందర్భంగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారి ని దర్శించుకొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.
ఆలయఅర్చకులుఅమ్మవారికిప్రత్యేకపూజలునిర్వహించారు

## పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడులను ఖండించండి

### ప్రపంచ శాంతి కొరకు ఐక్యరాజ్యసమితి యుద్ధాన్ని వెంటనే నిలిపివేయాలి : సీపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ





జనసముద్రంన్యూస్, అక్టోబర్ 7,
పల్నాడు జిల్లా, నరసరావుపేట.

పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడులను వెంటనే నిలిపివేయాలని, యుద్ధాన్ని ప్రోత్సహించే అమెరికా చర్యలను ప్రపంచ దేశాలు నిరసించాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు అన్నారు. సోమవారం నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో గాంధీ పార్క్ వద్ద వామపక్షాల ఆధ్వర్యంలో పాలస్తీనా ఇజ్రాయిల్ మధ్య జరుగుతున్న యుద్ధాన్ని వ్యతిరేకిస్తూ జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా ఈ దేశాల మధ్య ఉన్న అనేక అంతర్గతసమస్యలునేడుజరుగుతున్న భయంకరమైన మారణ హోమం యుద్ధం ద్వారా పరిష్కారం కాదని ఈయుద్ధం వలన పసిపిల్లలు, వృద్ధులు, మహిళలు, 85 వేల మంది అమాయకులు మరణించారని, లక్షలాది మంది నిరాశ్రయులయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పశ్చిమాసియాలో నేడు జరుగుతున్న యుద్ధాలకు ఆద్యం పోస్తున్న అమెరికా మరింత యుద్ధ సామాగ్రిని సైన్యాలను పంపించి జరుగుతున్న యుద్ధాన్ని ఇంకా రెచ్చగొడుతోందని ఆయన విమర్శించారు. ఐక్యరాజ్యసమితి అత్యవసర సమావేశాలు నిర్వహించి వెంటనే యుద్ధాన్ని నిలువరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ యుద్ధ ఇరాన్ పాత్ర చూస్తుంటే మూడవ ప్రపంచ యుద్ధానికి దారి తీసే పరిస్థితులకు దారి తీసే విధంగా ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచంలో ని ఆయిల్ ఉత్పత్తులపై పెత్తనం సాగించాలన్న అమెరికా ధోరణి ఈ యుద్ధాలకు కారణం అవుతోందని ప్రపంచ దేశాలు ఈ యుద్ధాలను నిలువురించడం కోసం తమవంతు ప్రయత్నం చేయాలని, మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ అమెరికా పంచన చేరాలని కుతూహల పడుతున్నారని, ఇది భారతదేశ పరువు ప్రతిష్టలకు భంగం కలిగించే విధంగా ఉందని ఆయన అన్నారు. ఈ యుద్ధాన్ని నిలువరించుటకు మనదేశం ఐక్యరాజ్యసమితిలో యుద్ధానికి వ్యతిరేకంగా తీర్మానంలో పాల్గొనాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు డి. శివకుమారి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, వై దన వెంకట్, ఉప్పలపాటి రంగయ్య, సిపిఎం షేక్ సిలార్, ఎం సి పి ఐ యు జిల్లా నాయకులు రెడ్ బాషా, సిపిఐ నాయకులు నాగేశ్వరావు, సుబ్బారావు, జమ్ముల వెంకటేశ్వర్లు, ఏసోబు, ప్రసాదు, కోటేశ్వరరావు, చెన్నకేశవరావు రమేష్, పూర్ణ, కోటేశ్వరరావు, ఎకె.మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ రికార్డుల్లో గోల్మాల్








జనసముద్రం న్యూస్, అక్టోబర్ 07
కొయ్యలగూడెం మండల రిపోర్టర్, :

ఏలూరు జిల్లా,కొయ్యలగూడెం తహసీల్దార్ కార్యాలయంలో రెవిన్యూ రికార్డుల తారుమారుతో తమ బ్రతుకులు బజారున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేస్తున్న సాధనాల సుబ్బారావు సౌదామణి దంపతులు, చనిపోయిన వారి ఖాతా నెంబర్లతో పాస్ బుక్కుల మాయాజాలం. రెవెన్యూ శాఖలోని ఉన్నతాధికారులనే బురిడీ కొట్టించిన సాధారణ ఉద్యోగి, మానసికంగా ప్రశ్నించలేని, భౌతికంగా ఎదుర్కోలేని వ్యక్తులనే లక్ష్యంగా చేసుకొని రెవెన్యూ రికార్డుల తారుమారు. మండల వ్యాప్తంగా భూదందాలకు, సెటిల్మెంట్లకు కేరాఫ్ అడ్రస్ గా మారిన ల్యాండ్ అక్రమార్కులు. డబ్బు పెడితే చాలు చనిపోయిన వాళ్ళను బ్రతికిస్తా%శీ%. రెవిన్యూ రికార్డులలో పుట్టిస్తాం. దేనికైనా ఒక రేటు ఉంటుంది, రేటు బట్టి రికార్డులలో చోటు ఉంటుంది, ఇదీ కొయ్యలగూడెం తహసీల్దారి కార్యాలయంలోని తీరు. అల్లుకుపోయిన అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా మారారు కొందరు వ్యక్తులు. ఈ విధంగానే రెవెన్యూ రికార్డుల తారుమారుతో తమ బ్రతుకులు బజారున పడ్డాయని ఏలూరు జిల్లా రా కొయ్యలగూడెం మండలం రాజవరం గ్రామానికి చెందిన వృద్ధ దంపతులు సాధనాల సుబ్బారావు భార్య సౌదామని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వృద్ధ దంపతులు సోమవారం తహసిల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. డబ్బులకు ఆశపడిన తహసిల్దార్ కార్యాలయంలోని ఉద్యోగులు నకిలీ డాక్యుమెంట్లను సృష్టించి లక్షలాది రూపాయలు దండుకుంటున్నారన్నారు. వాటిని అడ్డం పెట్టుకున్న వ్యక్తులు కిరాయి వ్యక్తులతో కలిసి నాలుగు రోజుల క్రితం అక్రమంగా తమ పొలంలోకి ప్రవేశించి దౌర్జన్యం చేశారని అన్నారు. సుబ్బారావు దంపతులు దాదాపు నలభై సంవత్సరాలుగా సాగు చేస్తున్న 219/2, మరియు219/1 సర్వే నంబర్ కలిగిన 2.74 ఎకరాల భూమిని కొయ్యలగూడెం తహసీల్దార్ కార్యాలయ ఉద్యోగి ఒకరు పకడ్బందీగా పేర్లు మార్చి ఆన్లైన్ లో నమోదు చేశారన్నారు. రూల్స్ కి వ్యతిరేకంగా చనిపోయిన ముంగమూరి సూరయ్య ఖాతా నెంబర్ 145 తోనే యాదవోలకు చెందిన ఎం సూర్యరమేష్ కు ఆన్లైన్ చేశారని అదే భూమి మళ్లీ రాజవరం కి చెందిన పల్లంట్ల అరుణకు చెందిన భూమిగా ఆన్లైన్ చేశారన్నారు. ఖాతా నెంబర్ ఒక వ్యక్తికి కేటాయించిన తరవాత వేరొక వ్యక్తికి భూమి మార్పు చేస్తే ఖాతా నెంబర్ నంబర్ కూడా మారుతుంది. కానీ అటువంటిది ఏమీ లేకుండానే ఇద్దరు వ్యక్తులకు చనిపోయిన వ్యక్తికి చెందిన నెంబర్ తోనే ఆన్లైన్ చేయడం అన్యాయం, అవినీతి అన్నారు. రాజవరం గ్రామంలోనే మరొక చోట 378/2 హెచ్, 382/21, సర్వే నెంబర్ లోని 1.84 సెంట్లు భూమి కూడా తాము ముప్పై సంవత్సరాల నుంచి సాగు సాగు చేస్తున్నామన్నారు. దానిని కూడా చీకట్ల పాటమ్మ (ఖాతా నెంబర్ 141) పేరిట సిహెచ్ గంగరాజుకు అనుకూలంగా ఉండేటట్లు అక్రమంగా ఆన్లైన్ నిర్వహించారని వృద్ధ దంపతులు వాపోయారు. ఇటీవల నిర్వహించిన జగనన్న రీసర్వే ఆర్వోఆర్ రికార్డ్స్ లలో రెండు చోట్ల సదరుభూమి మా ఆధీనంలోనే ఉన్నట్లు రెవెన్యూ అధికారులు నిర్ధారించారన్నారు. కానీ మండల రెవెన్యూ కార్యాలయంలోని ఉద్యోగులు మమ్మల్ని మోసం చేసి నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి వేరొకరికి ఇచ్చారన్నారు. కోట్ల రూపాయల విలువైన పొలం కావడంతో భూ కబ్జాదారుల కళ్ళు తమపై పడ్డాయి అన్నారు. మేము ఏమి చేయలేమనే ఉద్దేశంతో రాజవరం గ్రామానికి చెందిన వ్యక్తులు దందాలు నిర్వహిస్తూ ఈ దుర్మార్గానికి ఒడిగట్టారని ఆవేదన చెందారు. రాజవరం పంచాయతీ పరిధిలో తమకు రెండు చోట్ల ఉన్న భూముల నుంచి లాక్కునేందుకు ప్రయత్నిస్తున్న వ్యక్తుల నుంచి లక్షల రూపాయలలో ఒప్పందం కుదుర్చుకున్నారు అన్నారు. వారం రోజుల క్రితం తమ భూమి లోకి ప్రవేశించడమే కాక పొలంలో నుండి వృద్ధులమని కూడా చూడకుండా గెంటేశారన్నారు. సాటి రైతులు ఎదురు తిరిగి వాళ్లతో ఘర్షణ పడడంతో వెళ్లిపోయారని కానీ మళ్లీ వస్తాం మీ అంత చూస్తామంటూ బెదిరింపులకు పాల్పడ్డారు అన్నారు. తమ పిల్లలు ఎవరు మమ్మల్ని పట్టించుకోక ఉన్నారని అన్నారు. కౌలు మీద వచ్చే సొమ్ముతోనే బతుకుతున్నామన్నారు. కాగా మీడియా ద్వారా సమస్యను తహసిల్దార్ కే చెల్లన్న దృష్టికి తీసుకువెళ్లగా దీనిపై విచారించి చర్యలు తీసుకుంటామని వృద్ధ దంపతులకు న్యాయం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. వృద్ధులకు మద్దతుగా వామ పక్ష పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి "ఖోఖో" లో మెరిసిన మట్టిలో మాణిక్యం






లక్కిరెడ్డిపల్లి రిపోర్టర్, రాయచోటి
నియోజకవర్గం, జానసముద్రం న్యూస్ అక్టోబర్ 7

అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి కస్తూరిరాజు గారి పల్లెలోఉండేఆకుల నాగార్జున డిగ్రీ చదువుకున్నాడు. చిన్నప్పటి నుంచి క్రీడలపై మక్కువతో "ఖోఖో" ఆటలో ప్రావీణ్యం సంపాదించాడు. ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు దేవలంపల్లి ఎంపీపీ స్కూల్ లో, 6వ తరగతి నుంచి పదో తరగతి వరకు దేవలంపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివారు. ఇంటర్మీడియట్ లక్కిరెడ్డిపల్లి జూనియర్ కళాశాలలో డిగ్రీ రాయచోటి లోని ఓ ప్రైవేట్ కాలేజీలో పూర్తి చేశాడు. జిల్లా స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు విశేష ప్రతిభ ను చూపుతూ వస్తున్నాడు. ఇప్పటికే ఖోఖో సౌత్ జోన్ నేషనల్ లో ఆరు సార్లు ప్రతిభ చూపారు. తాజాగా న్యూ ఢిల్లీ లో జరిగిన యూత్ గేమ్ కౌన్సిల్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన "ఖోఖో" పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి 06.10.2024 జాయింట్ కమిషనర్ జీఎస్టీ చేతుల మీదుగా బెస్ట్ స్పోర్ట్స్ అవార్డు అందుకున్నారు. ఇంతటి ప్రతిభ కనబరుస్తున్న నాగార్జున ను పేదరికం వెక్కిరిస్తోంది. తల్లి పక్షవాతం తో మంచంలో ఉండగా తండ్రి కూలీకి వెళ్తున్నారు. కుటుంబానికి పెద్ద దిక్కుగా నాగార్జున సోదరుడు లారీ కి వెళ్లి కుటుంబాన్ని పోషిస్తున్నాడు. దేశ స్థాయిలో అత్యున్నత ప్రతిభ కనబరుస్తున్న నాగార్జునకు ప్రభుత్వం అండగా నిలబడాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

# ఆర్కే హెల్పింగ్ హాండ్స్ అక్టోబర్ నెలలో రెండవరోజు అన్నదానం

రైల్వే కోడూర్ జనసముద్రం న్యూస్, అక్టోబర్ 07. అంతర్జాతీయ సేవా ట్రస్ట్ రిజిస్టర్ నెంబర్ 165 జీవనజ్యోతి ఆనంద నిలయం నేడు ఎన్ఆర్ఐ ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం అక్టోబర్ నెలలోరెండవరోజుఅన్నదానకార్యక్రమంజరిపిస్తున్నారు. ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం దాదాపు మూడు సంవత్సరాలుగా నెలలో మూడు రోజులు ప్రత్యేక ఆన్నదానం ఏర్పాటు చేస్తూ గొప్ప మానవత్వం చాటుకుంటున్నారు. అందులో భాగంగా నేడు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమమునందు ఉదయం 11:30 నుండి సాయంత్రం నాలుగు గంటలకు వరకు ప్రత్యేకమైన అన్నదాన కార్యక్రమం జరిపించారు. జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్విత నిత్య అన్నదాన ఆశ్రమం నేడు వృద్ధులకు, దివ్యాంగులకు, బాల బాలికలకు ప్రత్యేకమైన భోజనాలను ఏర్పాటు చేసినట్లు ఆనంద నిలయం వర్కింగ్ మేనేజర్ ఘట్టం రఘురామయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఆ దారిన వెళ్లే బాట చారులు సైతం ఆకలి తీర్చుకునే గొప్ప అవకాశం కలదని కులం, మతం, ప్రాంతం, వర్గం, రాజకీయం, సంబంధం లేని అంతర్జాతీయ సేవా ట్రస్ట్ జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమంలో ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరూ ఆర్కే హెల్పింగ్ హాండ్స్ దినదినాభివృద్ధి చెందాలని ప్రార్థించారు. ఇందులో ఏ ప్రాంతం వారైనా, ఏ వర్గం వారైనా, ఏ మతం వారైనా, ఏ కులం వారైనా, ఏ రాజకీయ పార్టీ వారైనా అన్నదానం జరిపించు గొప్ప అవకాశం కల్పిస్తున్నారని ఈ ప్రాంతంను, కాశీ నగరం జీవనజ్యోతి ఆనంద నిలయం అని పిలవబడతారని ఇక్కడ కులం, మతం, వర్గం, ప్రాంతం, రాజకీయం ప్రస్తావనలేని అన్ని కులాల వారు, అన్ని మతాలవారు, అన్ని వర్గాల వారు వసతి పొందే గొప్ప అవకాశాన్ని అంతర్జాతీయ సేవా ట్రస్ట్ జీవనజ్యోతి ఆనంద నిలయం చైర్మన్ మాన్యశ్రీ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి స్థాపించారని పబ్లిసిటీ



చరవాణి వైరల్ అడ్వైజర్ వెంకటేశ్వర్లు తెలిపారు.

**ముఖ్య గమనిక**

ఏ ప్రాంతం వారైనా అన్నదానం జరిపించవలసిన వారు పుట్టిన రోజులకు పెళ్లిరోజులకు మరి ఏ ఇతర శుభకార్యాలకైనా లేదా సేవాభావముతో అన్నదానం జరిపించవలసిన వారు ఒక వారం రోజులకు ముందుగా క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించి నమోదు చేసుకోవాలని జీవనజ్యోతి ఆనందనిలయ బృందం ప్రత్యేకంగా తెలిపారు.

సంప్రదించవలసినఫోన్ నెంబర్స్,
9703105755, 9014184279,
9030068619, 9440883354,
8501005384.

# హెూరేబు ప్రార్థన మందిరంలో కానుకలపై విచారణ చేపట్టాలి
# దౌర్జన్యంగా వ్యవహరిస్తున్న సంఘ పెద్ద పై చర్యలు తీసుకోవాలి

రాజంపేట జనసముద్రం దినపత్రిక అక్టోబర్,7 రాజంపేట పట్టణ కేంద్రంలోని ఎగువగడ్డ వీధిలో ఉన్నటువంటి హెూరేబు ప్రార్థన మందిరంలో గత కొంతకాలంగా సంఘ పెద్దగా ఉన్నటువంటి సానిపాయి జయరాజ్ (జాన్) దౌర్జన్యంగా వ్యవహరిస్తూ, దేవునికి అర్పించిన కానుకులను ఇష్టారాజ్యంగా ఖర్చు పెడుతున్న కానుకల వివరాలపై విచారణ చేపట్టాలని కోరుతూ ఆదివారం రాత్రి హెూరేబు ప్రార్థన మందిరంలో పాత్రికేయులకు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా సంఘంలో పెద్దగా ఉన్నటువంటి జయరాజ్ (జాన్) అనే వ్యక్తి సంఘంలో ఎవరిని సంప్రదించకుండా తనకు నచ్చిన వారిని పెద్దలుగా ఎన్నుకొని



హైదరాబాద్ కు వెళ్లి వీరాచారి అనే వ్యక్తి ద్వారా సంఘ పెద్దగా లెటర్ తెచ్చుకొని వారితో పాటు మరి కొంతమందికి తెచ్చుకొని ఇక్కడ పెత్తనం చలాయించడం జరుగుతుందన్నారు.

అయితే జయరాజ్ అనే వ్యక్తి బైబిల్ యొక్క నియమాలను పాటించకుండా తన ఇష్టానుసారంగా తనకు నచ్చిన వాళ్లను తీసుకువెళ్లి పెద్దలుగా నియమించుకుంటున్నారు. దీనిపై ప్రశ్నించిన పెద్దలను మీకు సమాధానం చెప్పవలసిన అవసరం లేదని, వీరాచారాన్ని వ్యక్తి హైదరాబాద్ నుండి పర్మిషన్ ఇచ్చారని మీరెవరు మాట్లాడకూడదని, మమ్మల్ని అందరినీ గత కొన్ని సంవత్సరాలుగా అజమాయిసి చేస్తున్నారన్నారు.

సంఘంలో ఉన్నటువంటి సభ్యులమంతా మేము వేస్తున్న కానుకలను తన ఆధీనంలో పెట్టుకొని ఇష్టం వచ్చినట్లు ఖర్చు పెడుతున్నారన్నారు. అధికారులు చర్యలు తీసుకుని కానుకల వివరాలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవాన్ని తీసుకొద్దాం:- జిల్లా కాంగ్రెస్ డిసిసి అధ్యక్షులు గాజుల భాస్కర్..!!

## అందరం కలిసికట్టుగా పనిచేసి.. జిల్లాలోను, మండలాల్లోను కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేద్దాం..!

## అంటున్న గోశాల దేవి... డాక్టర్ సయ్యద్ అహ్మద్.. మరియు శాంతయ్య...!!

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ అక్టోబర్ 7 జన సముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో. అన్నమయ్య జిల్లా అధ్యక్షులు గాజుల భాస్కర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు. ఎన్ శాంతయ్య రైల్వే కోడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గోసాల దేవి రైల్వే కోడూర్ మాజీ మండల అధ్యక్షుడు "డాక్టర్ సయ్యద్" అహ్మద్ అధ్వర్యంలో, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల నాయకులు నియోజకవర్గ కార్యకర్తల సమావేశం జరిగినది.. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గాజుల భాస్కర్ మాట్లాడుతూ రైల్వే కోడూరు నియోజకవర్గం ఇన్చార్జి నీ .5. మండలాల అధ్యక్షులు నియామకం కమిటీలు వేస్తామని జిల్లా



అధ్యక్షులు గాజుల భాస్కర్ తెలిపారు అందరూ కలిసి రైల్వే కోడూరు నియోజకవర్గంలో 2029లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేస్తామని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పుల్లంపేట మండల నాయకులు సిగమాల రమేష్ రైల్వే కోడూరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు



నన్నం శివకృష్ణ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రాజు బోయిన శ్రీకాంత్ దాసరి సుబ్రహ్మణ్యం బొమ్మి చెంగయ్య ఉప్పుటూరి బ్రహ్మయ్య ఉప్పుటూరి ఆదిలక్ష్మి నన్నం శివ రైల్వే కోడూరు విద్యార్థి నాయకులు సిగమాల శివ బొమ్మి రాజేష్ కార్యకర్తలు పాల్గొని నారు

# ట్రెజరీలో చోరీకి పాల్పడిన అటెండర్ అరెస్టు - డి.ఎస్పీ సుధాకర్..!!

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్
అక్టోబర్ 7 జనసముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా, రాజంపేట నియోజకవర్గంలో.. రాజంపేట డివిజన్ ట్రెజరీ ఆఫీసులో అటెండర్ గా పనిచేస్తూ చోరీకి పాల్పడిన వెంకాల విష్ణువర్ధన్ రెడ్డిని (32) అరెస్టు చేసినట్లు రాజంపేట డి.ఎస్పీ సుధాకర్ తెలిపారు. సోమవారం అర్బన్ పోలీసు స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డి.ఎస్పీ మాట్లాడుతూ విష్ణువర్ధన్ రెడ్డి నిసబ్ ట్రెజరీ ఆఫీసర్ పి రమేష్ రెడ్డి, సీనియర్ అకౌంటెంట్ సాదక్ బాష లు అవమా నకరంగా తక్కువ చేసి మాట్లాడుతుండడంతో మనస్థాపం చెందారన్నారు. తనను మనస్థాపానికి గురి చేస్తున్న రమేష్ రెడ్డిని ఎలాగైనా ఇబ్బంది పెట్టాలన్న ఉద్దేశ్యంతో స్ట్రాంగ్ రూములో వున్న ఏదైనా వస్తువులు దొంగలిస్తే ఎస్.టి.ఓపై చర్యలు వుంటాయని భావించారన్నారు. ఇందులో భాగంగా గత నెల 13వ తేదీన మధ్యాహ్ననం సమయంలో ఎస్.టి.ఓ, ఏ.టి.ఓ లు స్ట్రాంగ్ రూమ్ తాళాలు తెరిచి వున్నసమయంలో స్ట్రాంగ్ రూమ్ లోకి వెళ్లి చెక్క బీరువాలో వున్న రూ.12 వేలు నగదు, సీల్ చేసి అట్టపెట్టెలో వున్న 20.800 గ్రాముల బంగారు నాణేములను చోరీ చేసి ఇంట్లో దాచుకు న్నారన్నారు. గత నెల 21వ తేదీన ఓబులవారిపల్లె పోలీసులు వారి వద్ద దాచిన రూ.12 వేలు తిరిగి ఇవ్వమని సీనియర్ అకౌంటెంట్సాదక్బాషనుఅడగడంతోదొంగతనంవిషయంబయటపడిందన్నారు. ఈ విషయమై జిల్లా ట్రెజరీ మరియు అకౌంట్స్ ఆఫీసర్ సయ్యద్ మహబూబ్ సెప్టెంబరు 30వ తేదీన అర్బన్




పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశామన్నారు.అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు తన ఆధ్వర్యంలో సి.ఐ కె యల్లమరాజు, ఎస్.ఐలు వి నాగేశ్వరరావు, వి. లక్ష్మి ప్రసాద్ రెడ్డి లు తమ సిబ్బందితో ఒక టీంగా ఏర్పాటు చేసి డ్యూటీకి గైర్హాజరు అవుతున్న అనుమానాస్పద ముద్దాయి అయిన అటెండర్ విష్ణువర్ధన్ రెడ్డి పై నిఘా వుంచి సోమవారం ఉదయం 8 గంటల సమయంలో రాజంపేట పట్టణంలోని కొత్త బస్టాండు వద్ద వున్న కడప - రాజంపేట మెయిన్ రోడ్డు పైన అరెస్టు చేశామన్నారు. కడప నగరం ఎర్రముక్కపల్లెలో నివాసం వుంటున్న విష్ణువర్ధన్ రెడ్డి ఇంట్లో చోరీకి పాల్పడిన 78 ఓల్డ్ కాయిన్స్, ఒక జత పోగులు (చెవి రింగులు), రెండు కొక్కిలు, డైమండ్ షఫర్ స్పార్స్ 9, మొగ్రగుండ్లు 4, మొత్తం బరువు 20.800 గ్రాములు అన్నారు. అలాగే రూ.12 వేలు తన స్వంత ఖర్చుకు వాడుకున్నట్లు విచారణలో అంగీకరించా రన్నారు. ఈ కేసును త్వరితగతిన చేధించిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్పీ అభినందించారన్నారు.

ఈ కార్యక్రమంలో... ASi వర్మ, పోలీసులు పాల్గొన్నారు.

# సంబేపల్లి మండలంలో పిడుగుపాటుకు ఇద్దరు మృతి

## తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన లిఅన్నమయ్య జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మద్దిరేవుల రామాంజనేయులు

సంబేపల్లి, జనసముద్రం దినపత్రిక అక్టోబర్ 7: అన్నమయ్య జిల్లా, సంబేపల్లి మండలం, శెట్టిపల్లి గ్రామానికి చెందిన పలువురు వ్యవసాయ కూలీలు ఎస్. సోమవరం గ్రామంలో గుది సిద్దయ్య పొలంలో టమోటా పండ్లు కోయుటకు కూలి పనులకు వెళ్లడం జరిగింది. కాగా సోమవారం మధ్యాహ్నం 1:30 గంటల సమయంలో భారీవీదురుగాలులతో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడుతూ.... ఎస్. సోమవరం గ్రామంలోపిడుగు పడడం జరిగింది. ఈ పిడుగుపాటుకు కూలి పనులకు వెళ్లిన దిగువ హరిజనవాడకు చెందిన శెట్టిపల్లి మల్లీశ్వరమ్మ (43), శెట్టిపల్లి శంకరమ్మ (40) ఈ ఇద్దరు అక్కడికక్కడే చనిపోగా శెట్టిపల్లె కార్తీక్, శెట్టిపల్లె రెడ్డమ్మ, శెట్టిపల్లె మంగమ్మ, శెట్టిపల్లి జయమ్మ, శెట్టిపల్లి అమర్నాథ్ ఈ ఐదు మందికి తీవ్ర గాయాలయ్యాయి.



గాయపడిన వారిని రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స అందజేయడం జరుగుతోంది. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మండల తెలుగుదేశం పార్టీ ప్రచార కార్యదర్శి యనమల విశ్వనాథ్, గంట వెంకటకృష్ణ, పాలన్న గారి పల్లి లవ కుమార్, భాను , పాత్రికేయులు, కుటుంబ సభ్యులు

# అప్పుల బాధతో రైతు ఆత్మహత్య



కడప జనసముద్రం న్యూస్ అక్టోబర్ 07

కడప జిల్లా, పెండ్లిమర్రి మండలం, ఎల్లటూరు రాజీవ్ నగర్ కు చెందిన పార్ల పుల్లారెడ్డి అనే రైతు అప్పుల బాధ భరించ లేక సోమవారం రాజీవ్ నగర్ లోని తన ఇంటిలో పురుగుల మందు తాగి అపారస్మతికి చేరుకోవడంతో ఈ విషయం గమనించిన ఆయన బంధువులు చికిత్స నిమిత్తం 108లో కడప రిమ్సకి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు మృతుడి బంధువులు పేర్కొన్నారు.

# పిడుగుపాటుకు గురైన క్షతగాత్రులను పరామర్శించిన టిడిపి యువ నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి

**-ప్రభుత్వం తరపున బాధిత కుటుంబాలను అన్ని విధాల ఆదుకోవడం జరుగుతుంది**
**- టిడిపి యువ నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి**

రాయచోటి,జనసముద్రం దినపత్రిక అక్టోబర్ 7: అన్నమయ్య జిల్లా, సంబేపల్లి మండలం, శెట్టిపల్లి గ్రామానికి చెందిన పలువురు వ్యవసాయ కూలీలు ఎస్. సోమవరం గ్రామంలో సోమవారం ఉదయం టమోటా పండ్లు కోయుటకు కూలి పనులకు వెళ్లి పిడుగుపాటుకు గురయ్యారు.

మధ్యాహ్నం1:30గంటలసమయంలోభారీవీదురుగాలుల తో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడుతూ.... ఎస్. సోమవరం గ్రామంలో పిడుగు పడడంతో అక్కడికక్కడే ఇద్దరు మృతి చెందగా ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య చికిత్స అందించడం



జరుగుతోంది. ఈ సందర్భంగా టిడిపి యువ నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారు రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పిడుగుపాటుకు గురైన క్షతగాత్రులను పరామర్శించి ప్రభుత్వం తరపున అన్ని విధాల ఆదుకుంటామని వారికి ధైర్యం చెప్పారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించి త్వరగా కోలుకునే విధంగా చూడాలని కోరారు.

# రాజంపేట పాత బస్టాండ్ సర్కిల్ లో రోడ్డు ప్రమాదం



ఓబులువారిపల్లి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 07 ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజక వర్గం ఓబులవారిపల్లి మండలం చిన్న ఓరంపాడు రెండవ కాలనీ నివాసులు బాబురావు శిరీష దంపతుల ముద్దుల కుమారుడు ప్రమాదంలో ఐదు సంవత్సరాల బాలుడు మృతి.బాలుని చికిత్స నిమిత్తం ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చూపించుకుని తిరుగు ప్రయాణం. రాజంపేట పాత బస్టాండ్ కూడలి వద్ద ద్విచక్ర వాహనం స్కిడ్ అయ్యి క్రింద పడడంతో బాలుడు శ్యామ్ (5) అక్కడికక్కడే మృతి.చిన్న ఓరుంపాడు 2 వ కాలనీ కి చెందిన బాబూరామ్, శిరీషా ల పెద్ద కుమారుడు శ్యామ్ (5).ప్రభుత్వ ఆసుపత్రిలో మిన్నంటిన తల్లిదండ్రుల ఆర్తనాధాలు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పట్టణ పోలీసులు.

# శ్రీ ఆనంద ఆశ్రమంలో
# ఘనంగా దేవి శరన్నవరాత్రి ల మహెూత్సవములు



జనసముద్రం న్యూస్ దొనకొండ ప్రతినిధి

స్థానిక దొనకొండ మండలంలోని విరాట్ నగర్ లో గల శ్రీ ఆనంద ఆశ్రమంలో 5వ రోజు నవరాత్రులు శ్రీ ఈశ్వరి మహాదేవి శ్రీ కాశి అన్నపూర్ణేశ్వరిగా దర్శనమిచ్చారు శ్రీ గోవిందమాంబ సమేత వీర బ్రహ్మేంద్రస్వామి వారికి శ్రీ విశ్వేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు అలంకరణ చేశారు ఉదయం7 గంటల నుండి పంచ అమృత శివాభిషేకాలు. అమ్మవారి అష్టోత్తర శతనామావళి. కుంకుమ పూజలు నిర్వహించి తదనంతరం ధూప దీప మహా నైవేద్యాలు చెల్లించి సామూహిక హారతులు ఇచ్చారు వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు వచ్చిన భక్తులకు అన్నదానం చేశారు 8వ రోజు శ్రీదేవి శ్రీ లలితాంబికాగా అమ్మవారు దర్శనమిస్తారని శ్రీ భైరవానంద స్వామి తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది

# విజయవాడ లో గంజాయి కలకలం
## సుమారు కోటిన్నర విలువ చేసే గంజాయి ని పట్టుకున్న విజయవాడ పోలీసులు

జనసముద్రంన్యూస్, అక్టోబర్ 7, విజయవాడ.

ఏపీలో మరోసారి గంజాయి కలకలం సృష్టించింది. విజయవాడలోని కృష్ణవరం టోల్ప్లాజా వద్ద సోమవారం అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో రెండు వాహనాల్లో భారీగా గంజాయి పట్టుబడింది. సుమారు రూ.1.61 కోట్ల విలువైన 808 కేజీల గంజాయిని అధికారులు సీజ్ చేశారు. గంజాయిని తరలిస్తున్న ముగ్గుర్ని పోలీసులు అరెస్ట్ చేశారు.



Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram